# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

సంపుటి: 11 సంచిక: 319 మంగళవారం 10-06-2025 పేజీలు: 08 వెల రూ. 3 www.epaperjournalistdiary.com



అమరావతిని నాశనం చేయాలని చూస్తున్నారు:



6లో..

# జస్ట్ 40 మినిట్స్.. హరీష్‌రావు చాప్టర్ క్లోజ్!

- కాళేశ్వరం కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చాం
- ఆధారాలతో సహా అన్ని కమిషన్ ముందు పెట్టాం
- తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని అడిగారు : హరీష్ రావు



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(మే 05):**
కాళేశ్వరం కమిషన్ ముందు హరీష్‌రావు విచారణ ముగిసింది. సుమారు 40 నిమిషాలపాటు కమిషన్ చైర్మన్ ప్రశ్నించారు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పని చేశారు? ఆనాటి మంత్రుల సబ్ కమిటీలో ఏం చర్చించారు? ఏ నిబంధనల కింద కార్పొరేషన్ ఏర్పాటు చేశారు? ఏ ప్రాతిపదికన, ఏ షరతులతో, ఎలాంటి గ్యారెంటీలతో లక్ష కోట్లకు పైగా నిధులను తీసుకొచ్చారు? కాళేశ్వరం కార్పొరేషన్ కింద తీసుకొచ్చిన నిధులను పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఎందుకు మళ్లించాల్సి వచ్చిందనే ప్రశ్నలను కమిషన్ సంధించినట్టు సమాచారం. కాళేశ్వరం డిజైన్లను ఎందుకు మార్చారు? అన్నారం, సుందిళ్ల లొకేషన్లు మార్చడంపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? ప్రాజెక్టుల లొకేషన్లు మార్చే అధికారం హైపవర్ కమిటీకి ఉందా? కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటుకు కారణమేంటి? కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాల తిరిగి ఎలా చెల్లించాలనుకున్నారు? కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ జనరేట్ అయిందా? నిర్మాణ సంస్థలకు స్థలాలు ఎందుకు ఆలస్యంగా ఇచ్చారు? మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు డైరెక్ట్‌గా నీళ్లు ఇవ్వొచ్చని ఎక్స్‌పర్ట్ కమిటీ చెప్పిందా? బ్యారేజీలలో నీళ్లను స్టోరేజ్ చేశారా? కాళేశ్వరం ద్వారా ఎన్ని TMCల నీళ్లు నిల్వ చేశారు? బ్యారేజీల్లో ఫుల్ లెవెల్ ట్యాంక్ వరకు నీళ్లు నిల్వ చేశారా ? బ్యారేజీల్లో నీళ్లు నింపమని ప్రభుత్వం ఆదేశించిందా? ఇలా అనేక ప్రశ్నలతో హరీష్‌రావును కమిషన్ ఉక్కిరిబిక్కిరి చేసినట్టు తెలుస్తోంది. విచారణ ప్రారంభ సమయంలో అంతా నిజమే చెబుతాను, అబద్ధం చెప్పను అంటూ

మిగతా 2వ పేజీలో..



## రాహుల్, రేవంత్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు!

- సీఎం రేవంత్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు
- రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారు
- నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు
- నాంపల్లి బీజేపీ కార్యాలయంలో లక్ష్మణ్ మీడియా సమావేశం

2

## ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండాలి..



- ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై కలెక్టర్లతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్
- అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి
- కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం
- కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు!

2



## గౌడ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుంది..

- 40 లక్షల తాటి మొక్కలు సిద్ధం!
- ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది
- వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం

2

ఈ నెలలోనే తల్లికి వందనం,

## అన్నదాత సుఖీభవ..



- ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ
- ఆగస్ట్ 15న మహిళలకు అందుబాటులోకి ఉచిత బస్
- ఎమ్మెల్యేలు మనసు పెట్టి పని చేయాలి

6

## ఆర్టీసీ ప్రయాణికులకు భారీ షాక్..



- గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలు పెంచిన ఆర్టీసీ
- బస్ పాస్ రేట్లు పెంచిన తెలంగాణ ఆర్టీసీ
- నేటి నుంచి అమల్లోకి కొత్త బస్‌పాస్ ధరలు
- 20 శాతం పైగా బస్ పాస్ రేట్లు పెంచిన తెలంగాణ ఆర్టీసీ

2



## విచారణ అనంతరం ఫామ్‌హౌస్‌కు హరీష్ రావు..

- కేసీఆర్‌తో భేటీ!
- కాళేశ్వరం కమిషన్ విచారణ
- ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంకు హరీష్ రావు
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంకు వెళ్లిన హరీష్ రావు.. కేసీఆర్‌ను కలిశారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, హరీష్‌రావు ఇచ్చిన సమాధానాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు సమాచారం. ఎల్లుండి కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసీఆర్ హాజరుకానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ కూడా హాజరైనట్టు సమాచారం. మరోవైపు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు సైతం

మిగతా 2వ పేజీలో..

## సిట్ ఆఫీసుకు ప్రభాకర్ రావు..



- అధికారుల ప్రశ్నల వర్షం..!
- జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయానికి చేరుకున్న ప్రభాకర్ రావు
- నిన్న రాత్రి అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రభాకర్ రావు
- ప్రభాకర్ రావును ప్రశ్నించేందుకు సిద్ధమైన సిట్ అధికారులు

2

# ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండాలి..

- కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు!
- ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై కలెక్టర్లతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్
- అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి
- కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం
- ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండాలి



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలుదివ్యాంగులువయోధిక మహిళా సంఘాల ఏర్పాటు, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలార్ ప్లాంట్లు ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ప్లాంట్ల పనులు ప్రారంభించాలి' అని అన్నారు.

'22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు, ప్లే స్కూల్లకు దీటుగా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు.

'అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల దృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు దృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.



## ఆర్టీసీ ప్రయాణికులకు భారీ షాక్..

- గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలు పెంచిన ఆర్టీసీ
- బస్ పాస్ రేట్లు పెంచిన తెలంగాణ ఆర్టీసీ
- నేటి నుంచి అమల్లోకి కొత్త బస్‌పాస్ ధరలు
- 20 శాతం పైగా బస్ పాస్ రేట్లు పెంచిన తెలంగాణ ఆర్టీసీ

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

తెలంగాణలో ప్రజలకు మరోసారి ఆర్డినరీ వాహన రవాణా రంగంలో ఖర్చు భారమైంది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (RTC) బస్ పాస్ రేట్లను భారీగా పెంచింది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ ధరల పెంపు ప్రభావం సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థులపై కూడా తీవ్రంగా పడనుంది. ఆర్టీసీ తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం, పాస్ చార్జీలను సగటున 20 శాతం లేదా అంతకంటే ఎక్కువగా పెంచినట్టు తెలుస్తోంది.

పెరిగిన పాస్ చార్జీలు ప్రకారం.. గతంలో రూ.1,150 ఉన్న ఆర్డినరీ పాస్, ఇప్పుడు రూ.1,400కి పెరిగింది. రూ.1,300గా ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్, ప్రస్తుతం రూ.1,600కి పెరిగింది. అలాగే రూ.1,450గా ఉన్న మెట్రో డీలక్స్ పాస్, ఇప్పుడు రూ.1,800గా అమలులోకి వచ్చింది. గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలు కూడా గణనీయంగా పెరిగినట్టు అధికారిక సమాచారం.

ఈ పెంపుతో సామాన్య ప్రజానీకానికి రవాణా ఖర్చులు అధికమవుతాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, రోజూ బస్సుల్లో ప్రయాణించే వారు ఇప్పటికే పెరిగిన ధరలతో సతమతమవుతున్నారు. మరింతగా ప్రభుత్వ వివరణ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.



## గౌడ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుంది..

- ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది
- వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం
- పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి
- గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రి వర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని లక్ష్మీ నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటుంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు.

'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు.



## సిట్ ఆఫీసుకు ప్రభాకర్ రావు..

- అధికారుల ప్రశ్నల వర్షం..!
- జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయానికి చేరుకున్న ప్రభాకర్ రావు
- నిన్న రాత్రి అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రభాకర్ రావు
- ప్రభాకర్ రావును ప్రశ్నించేందుకు సిద్ధమైన సిట్ అధికారులు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్‌లోని ప్రత్యేక విచారణ బృందం (SIT) ఎదుట సోమవారం హాజరయ్యారు. గత ప్రభుత్వంలో ఆయన ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో అనేకమంది ప్రముఖుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్టు ఆరోపణలున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రభాకర్ రావు నుండి కీలక సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని SIT భావిస్తోంది. రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాప్ చేసిన విషయంపై, అలాగే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలకు ఆర్థికంగా సహాయపడినవారిపై నిఘా పెట్టిన కోణంలో SIT ప్రశ్నలు సంధించనుంది.

ప్రభాకర్ రావు ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో దుబాయ్ ద్వారా హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అప్పటికే అతనిపై లుక్ ఔట్ సర్క్యులర్ అమలులో ఉండటంతో, ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆయన వద్ద ఉన్న సుప్రీం కోర్టు ఆదేశాల ప్రతులు, వన్ టైం ఎంట్రీకు సంబంధించిన ఎమర్జెన్సీ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు. ఈ సమాచారం వెంటనే కేసు దర్యాప్తు బాధ్యత వహిస్తున్న జూబ్లీ హిల్స్ ఏసీపీ వెంకటగిరికి చేరింది. సోమవారం ఉదయం 10 గంటలకి ప్రభాకర్ రావు జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ లోని SIT కార్యాలయానికి హాజరయ్యారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక బృందం ఆయనను ప్రశ్నిస్తోంది. ఈ విచారణలో ప్రభాకర్ రావు ఎలాంటి వెల్లడి చేస్తారన్నది ఇప్పుడు రాజకీయ, పోలీస్ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

## రాహుల్, రేవంత్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు!

- సీఎం రేవంత్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు
- రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారు
- నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేరారు
- నాంపల్లి బీజేపీ కార్యాలయంలో లక్ష్మణ్ మీడియా సమావేశం

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండి పడ్డారు. నేడు నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ పాల్గొన్నారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు పెట్టారు. తెలంగాణ నుండి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారు' అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.



## విచారణ అనంతరం ఫామ్‌హౌస్‌కు హరీష్ రావు..

**మొదటిపేజీ తరువాయి**

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో సమావేశం అయ్యారు.

నేడు కాళేశ్వరం కమిషన్ ముందు ఎమ్మెల్యే హరీశ్‌రావు విచారణ ముగిసింది. 40 నిమిషాల పాటు విచారణ జరగగా.. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కమిషన్ మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి దానికి హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై ప్రధానంగా కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్ రావు చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విచారణలో జూన్ 11న కేసీఆర్ కమిషన్ ముందు హాజరుకానున్నారు. ప్రాజెక్టు ఆరంభం నుంచి తీసుకున్న నిర్ణయాలు, అంచనాలు, అనుబంధ అభివృద్ధి అంశాలపై పూర్తి వివరాలతో సమాధానం ఇచ్చేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.



## జస్ట్ 40 మినిట్స్.. హరీష్‌రావు చాప్టర్ క్లోజ్!

**మొదటిపేజీ తరువాయి**

హరీష్ రావుతో జస్టిస్ ఘోష్ కమిషన్ ప్రతిజ్ఞ చేయించారు. హరీష్ రావును 40 నిమిషాల పాటు 20 ప్రశ్నలు అడిగారు.

### హరీష్ రావు ఏం చెప్పారంటే..

తమ్మిడి హట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ ను ఎందుకు మార్చారు అనేదానిపై చాలాసేపు చర్చ జరిగిందని విచారణ అనంతరం హరీష్ రావు చెప్పారు. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు కాబట్టే తుమ్మిడి హట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చామని చెప్పానన్నారు. CWC, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగిందని అన్నారు. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లివ్వాలంటే రిజర్వాయర్ల సంఖ్య పెంచాలన్న CWC సూచనల మేరకే.. బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచామని చెప్పారు. మేడిగడ్డ నిర్మాణ నిర్ణయం ఒక్కరిదే కాదని.. దీనిపై మంత్రులు అనేకసార్లు భేటీ అయ్యారని హరీశ్‌రావు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వ్యాప్కోస్ సంస్థ నివేదికల ఆధారంగా... మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించామని హరీష్‌రావు సమాధానమిచ్చారు. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. లోన్స్ కోసమే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని.. నీళ్లను అమ్మి రీపేమెంట్ చేయాలనుకున్నామని చెప్పారు. బ్యారేజీల్లో నీళ్లు నింపమని ప్రభుత్వం ఆదేశాలిచ్చిందా? అని కమిషన్ అడిగితే.. అది ఇంజనీర్లు చూసుకోవాల్సిన అంశమని, ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పినట్టు హరీశ్ రావు తెలిపారు.

### హరీష్‌రావే కీలకం..

కాళేశ్వరం కమిషన్ ముందు హాజరవడానికి ముందు మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు సుదీర్ఘంగా కసరత్తు చేశారు. ఫాంహౌజ్‌లో కేసీఆర్‌తో పలు దఫాలుగా చర్చలు జరిపారు. లీగల్ టీమ్‌తో, ఇరిగేషన్ నిపుణులతో మాట్లాడారు. ఆనాటి కాళేశ్వరం ఫైల్స్ అన్నీ మరోసారి తిరగేశారు. పక్కా కసరత్తుతో కమిషన్ ఎంక్వైరీకి అటెండ్ అయ్యారు హరీష్‌రావు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్ట్ రూపకర్తల్లో కేసీఆర్ తర్వాత హరీష్ రావులే కీలకం. మేడిగడ్డ కూలడంలోనూ వాళ్లిద్దరే బాధ్యత వహించాలని అంటున్నారు. అందుకే, కమిషన్ ముందు హరీష్ హాజరవడం రాజకీయంగానూ ఉత్కంఠ క్రియేట్ చేసింది.

### హరీష్‌రావు ఏం చెప్పారు?

హరీష్‌రావును సుదీర్ఘంగా విచారిస్తారని.. గంటల తరబడి ఎంక్వైరీ నడుస్తుందని చాలామంది భావించారు. అలాంటిది 45 నిమిషాల్లోనే విచారణ



ముగియడం ఆసక్తికరంగా మారింది. ముందే ప్రిపేర్ అయి రావడంతో.. కమిషన్ ప్రశ్నలన్నిటికీ హరీష్ గడగడా సమాధానాలు చెప్పేశారా? అసలు కింగ్ పిన్ కేసీఆరేనని.. తనకేమీ తెలీదని అన్నారా? కేసీఆర్‌ను ఇరికించేశారా? లేదంటే, గులాబీ బాస్‌కు ఏం సంబంధం లేదని అంతా తన మీదనే వేసుకున్నారా?

### ఈటల ఇరికించేశారా?

ఇటీవలి విచారణలో ఈటల రాజేందర్ సైతం అంతా ఆ ఇద్దరే చేశారంటూ కేసీఆర్, హరీష్‌లను దాదాపు ఇరికించినట్టే స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆర్థిక శాఖకు సంబంధం లేకుండా కాళేశ్వరం నిర్వహించారన్నారు. ఈటల వాఖ్యల తర్వాత.. లక్ష కోట్ల నిధులను ఆర్థిక శాఖకు సంబంధం లేకుండా ఏ విధంగా సేకరించారో హరీష్‌రావు కమిషన్ ముందు చెప్పారా? అనేది ఆసక్తికరంగా మారింది. అటు, ఇరిగేషన్ శాఖ చెప్పినట్టే కాళేశ్వరంలో విధులు నిర్వహించాం, పనులు చేపట్టాం అంటూ ఇప్పటికే కమిషన్ ముందు అధికారులు సైతం వివరణ ఇచ్చారు.

# గ్రామ కంట భూమి సమస్యను పరిష్కరించాలని ఫిర్యాదు చేసిన సోలిపూర్ గ్రామస్తులు సింగపాగ జంగయ్య, సింగపాగ శ్రీశైలం

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (జూన్ 09) :**



సోలిపూర్ గ్రామంలో ప్రభుత్వ, గ్రామకంత భూములను పూర్తి సర్వే చేసి వాటికి రక్షణ కల్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన నేటి వరకు ఎటువంటి స్పందన లేకపోవడంతో సోమవారం ప్రజావాణిలో సింగపాగ జంగయ్య, సింగపాగ శ్రీశైలం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్ నగర్, మండలం సోలిపూర్ గ్రామం (ప్రస్తుతం షాద్ నగర్ మున్సిపాలిటీ 5 వార్డు) శివారులో సర్వే నెంబర్ 01,102, ప్రభుత్వ, గ్రామకంత భూమిని కొంతమంది ఆక్రమించి గేదెల షెడ్డు నిర్మాణాలు చేసినారు మరియు అక్రమ ఇంటి నిర్మాణాలు చేయుటకు ప్రయత్నిస్తున్నారు అంతేకాకుండా ఆక్రమించుకుంటున్నారు అంతేకాకుండా సర్వేనెంబర్ 98,99,100,100/అ,101, గల భూమిలో కొందరు నూతనంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారు అయితే అట్టి వెంచర్ నిర్వాహకులు గ్రామంలోని కొందరి భూఅక్రమాదారుల అండతో వెంచర్ భూమికి అనుకొని ఉన్న ప్రభుత్వ గ్రామకంత భూమిని కొంత భాగం ఆక్రమించుకొని ప్రభుత్వానికి ఇచ్చే 10 శాతం భూమిని ఈప్రభుత్వ మరియు గ్రామ కంఠం భూమిలో చూపించే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వ మరియు గ్రామ కంఠభూమి ఎంత ఉన్నదో పూర్తిగా సర్వే చేసి వాటికి హద్దులు పాతాలని గత జులై 4 వ తేదీన ఫరఖ్ నగర్ మండల తహాశీల్దార్, సర్వేయర్ లకు దరఖాస్తు చేయగా గత డిసెంబర్ 4 వ తేదీన మండల సర్వేయర్ మా గ్రామానికి వచ్చి ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూమి సర్వేచేసి కొన్నిచోట్ల హద్దురాళ్లు పాతి కొన్నిచోట్ల సర్వే రాళ్లను పాతకుండా వెళ్లిపోయినారు మండల సర్వేయర్ గారు ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూమిలను సర్వే చేసిన రిపోర్ట్స్ ఇంత వరకు ఇవ్వలేదు సర్వే నెంబర్ 102,లో మదిగొని కుంట సర్వే నెంబర్ 101,102, భూమిని సర్వే చేసి హద్దులు పాతినప్పటికీ ప్రభుత్వం గ్రామకంఠ భూముల దౌర్జన్యంగా మాదిగోని కుంట భూమిని అక్రమంగా ఆక్రమించారు వీరందరూ రాజకీయ పలుకుబడి గతంలో సోలిపూర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు వీరందరూ సర్పంచిగా ఉప సర్పంచ్ గా వివిధ రాజకీయ పదవులు అనుభవించిన వారే ఇందులో (ఒకరు రెవెన్యూ డిపార్ట్మెంట్ లో ఉద్యోగంలో ఉండి కీలక పాత్ర పోషించి) సోలిపూర్ గ్రామంలో ప్రభుత్వ గ్రామకంఠ భూములతో పాటు సోలిపూర్ గ్రామ శివారులోని అన్ని భూములన్నిటికీ మూల కారణం పై తెలిపిన వ్యక్తిలే ఇన్ని ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఇంత కూడా స్పందన లేదంటే వాళ్లు నిజంగానే ప్రభుత్వ గ్రామకంఠ భూమును అక్రమంగా ఆక్రమించుకున్నది నిజం అవుతున్నది నిజంగా మీపట్ల భూములు అయితే ఈ ప్రభుత్వ గ్రామకంఠ భూములను సర్వే చేసిన సర్వేర్ పై ఎందుకు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తారు అంటే మీరు అక్రమంగా ఆక్రమించుకున్నది నిజమే అని ఒప్పుకుంటున్నారు కదా అందుకే ఈరోజు సింగపాగ జంగయ్య సింగపాగ శ్రీశైలం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.



## డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు కుటుంబాన్ని పరామర్శించిన సీసీఐ ప్రతినిధులు

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (జూన్ 09) :**

ఇటీవల తీవ్ర విషాదంలోకి వెళ్లిన ప్రముఖ సామాజికవేత్త, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు కుటుంబాన్ని షాద్నగర్‌లోని వారి నివాసంలో పరామర్శించారు. కన్జ్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రతినిధులు. ఈ పరామర్శలో జాతీయ ఉపాధ్యక్షుడు చదలవాడ హరిబాబు, రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమిరెడ్డి, ఇతర రాష్ట్ర బృంద సభ్యులు పాల్గొన్నారు. డాక్టర్ వెంకన్నబాబు చిన్న కుమారుడు డాక్టర్ మహర్షి బలవన్మరణం జరుపుకున్న ఈ విషాద సమయంలో ఆయన భార్య డాక్టర్ రజిత, తల్లి సారిక, చిన్నారులు మ్యాంగో, మ్యాగీ లను ఓదార్చిన సీసీఐ ప్రతినిధులు మానవతా విలువలకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ హరిబాబు మాట్లాడుతూ.. "ఒక కుటుంబం ఇలాంటి విషాదం ఎదుర్కొన్నప్పుడు, సంఘం చేయాల్సిన పెద్ద పని, వారికి ధైర్యాన్ని నూరిపోసేలా అండగా ఉండడం,మేము కేవలం పరామర్శకులు కాదు, మానవతా స్ఫూర్తిని చాటే బాధ్యతగల పౌరులం. డాక్టర్ మహర్షి మన మధ్య ఉండకపోవచ్చు కానీ వారి కుటుంబానికి సంఘీభావం తెలపడం, మానసికంగా సహకరించడం మన బాధ్యత.

ఈ పరామర్శ కార్యక్రమంలో కన్జ్యూమర్ కమిషన్ మీడియేటర్ దిడ్డి గోపాల్ నారాయణ, తెలంగాణ సీసీఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుప్రభా హత్వార్ కార్యదర్శి ప్రవీణ్, సహాయ కార్యదర్శి నరసింహారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎంసీ నెంబర్ జ్యోతి, మండల కన్వీనర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ బృందం కుటుంబ సభ్యులతో కలిసి భవిష్యత్‌కు అవసరమైన మానసిక పరిరక్షణ, పిల్లల చదువు, కుటుంబ సంక్షేమంపై చర్చించారు. “ఇది మానవతాi విలువలకు పరీక్షాకాలం. అందరం ఒక్కటిగా ఉండాలి, ఇలాంటి కుటుంబాలకు అండగా నిలవాలి” అని నేతలు పేర్కొన్నారు.

## మహిళలు శక్తి సామర్ధ్యాలను పెంచుకోవాలి



- షాద్ నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత
- పవర్ క్వీన్స్ ఫిట్ నెస్ క్లబ్ ను ప్రారంభించిన ఆర్డీవో

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (జూన్ 09) :**



మహిళలు తమ శక్తి సామర్థ్యాలను పెంచుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత సూచించారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలో ఎస్.ఆర్.కె ఫిట్ నెస్ క్లబ్ జిమ్ అధినేత షారుక్ ఖాన్ సారథ్యంలో పవర్ క్వీన్స్ ఫిట్ నెస్ క్లబ్ ను స్థానిక ఆర్డీఓ ఎన్ఆర్ సరిత స్థానిక మహిళలతో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ అధినేత షారుఖ్ ఖాన్ ఆర్డీవోకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జిమ్ లో ఏర్పాటుచేసిన పలు యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సరిత మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున అత్యాధునిక జిమ్ ఏర్పాటు చేయడం మహిళల సాధికారతకు పట్టం కట్టే విధంగా ఏర్పాట్లు చేయడం ఎంతో అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు. మహిళలు ఆరోగ్యంగా పటిష్టంగా ఉన్నప్పుడే సమాజంలో మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. మహిళలకు ప్రత్యేకంగా జిమ్ ఏర్పాటు చేయడం విశేషమని అభినందనలు తెలిపారు.



## భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోండి

- పరిగి మండల తహసీల్దార్ ఆనంద్ రావు

**జర్నలిస్ట్ డైరీ, పరిగి (జూన్ 09)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకురావడంతో పరిగి మండలాలలో అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం పరిగి మండలం మాదారం గ్రామంలో పరిగి తహసీల్దార్ ఆనంద్ రావు ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ మాట్లాడుతూ.. అన్ని గ్రామాలలో రైతులకు భూభారతి పై అవగాహన కల్పించడం కొరకు ప్రతిరోజు గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతులకు భూ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.







## నిద్ర లేవాలి మహిళా లోకం.. ఆవిష్కరించాలి నారీ చైతన్యం..

- బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (జూన్ 09) :**

మహిళలోకం నిద్రలేవాలి.. నవచైతన్యం ఆవిష్కరించాలి.. మహిళలు రాజకీయ, సామాజిక రంగాలలో చైతన్యంతో ముందుకు సాగాలి.. అంటూ బీసీసేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మండల మహిళా గ్రామ కమిటీని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో 50 శాతం మహిళలు బీసీలుగా ఉన్నారని, వారందరూ ఏకమై పోరాడితే అనుకున్నది సాధించగలమని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళలకు నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల ప్రశాంత్, నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప, కురుమయ్య, ప్యాట శ్రీకాంత్, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపిక ఇలా..**

జిల్లేడు చౌదరిగుడా మండల మహిళా అధ్యక్షురాలిగా ప్యాంటు జయ శ్రీకాంత్, ఉపాధ్యక్షురాలుగా బాలమణి యాదవ్, నస్రిన్, ప్రధాన కార్యదర్శిగా బోయ సంతోష, కార్యదర్శిగా కురువ జయమ్మ, కోశాధికారిగా కురువ యాదమ్మ ఎన్నికయ్యారు. తమ బాధ్యతను అంకితభావంతో నెరవేరుస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## రేపు నిరసన కార్యక్రమాలకు వైసీపీ మహిళా విభాగం పిలుపు..

- రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**


ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకుంది.. ఈ నేపథ్యంలో, వైసీపీ వరుస కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు విఫలం అయ్యారని.. మాట ఇచ్చి ఏపీ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని విమర్శిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ‘వెన్నుపోటు దినం’ పేరుతో నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు, వైసీపీ మహిళా విభాగం కీలక నిర్ణయం తీసుకుంది.. రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది వైసీపీ మహిళా విభాగం.. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు ఆగడం లేదని ఆరోపిస్తోంది.. అందుకు నిరసనగా జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం.. కాగా, రాష్ట్రంలో వైసీపీ నేతలను టార్గెట్ చేసి అరెస్ట్ చేస్తున్నారని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.. సంబంధంలేని కేసులతో.. వైసీపీ నేతలను జైళ్లకు పంపుతున్నారని.. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని మండిపడుతున్నారు.. ఇక, ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది.. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి.. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాల పై స్వరం వినిపించకుండా చంద్రబాబు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు అంటూ.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఫైర్ అయిన విషయం విదితమే..





## పరిగిలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

**జర్నలిస్ట్ డైరీ, పరిగి (జూన్09) :**





వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పరిగి మున్సిపల్ పరిధిలో మున్సిపాలిటీ కమిషనర్ వెంకటయ్య పట్టణ కాంగ్రెస్ నాయకులతో కలిసి చెట్లు నాటారు. అనంతరం చైర్మన్ పరశురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు స్వచ్ఛమైన పచ్చదనం పెంచే విధంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడంతో చెట్లు నాటామని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా చెట్లును నాటి పర్యావరణం రక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హనుమంత్, శ్రీ వెంకటేశ్వర ఆలయ చైర్మన్ పార్థసారథి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 64 ఫిర్యాదులు

**జర్నలిస్టు డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (జూన్ 09)**

రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ- 24, ఇతర శాఖలకు - 40, మొత్తం 64 దరఖాస్తులు అందాయన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలల్లో, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని, చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆవరణలలో పరిశుభ్రత, పచ్చదనం ఉండాలని, తాగునీటి వసతి వంటి సదుపాయాలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# సామాజిక శాస్త్ర పరిశోధనలో "హైపోథీసిస్" పాత్ర.



హైపోథీసిస్ (Hypothesis) అనేది శాస్త్రీయ పరిశోధనలో కీలకమైన అంశం. ఇది ఒక ఊహాజనిత ప్రతిపాదిత ప్రకటన. ఇది రెండు లేదా అంతకంటే ఎక్కువ వేరియబుల్స్ మధ్య సంబంధాన్ని సూచిస్తుంది . అలాగే దానిని పరీక్షించడం ద్వారా ధృవీకరించబడుతుంది లేదా తిరస్కరించబడుతుంది. సామాజిక శాస్త్ర పరిశోధనలో హైపోథీసిస్ ఒక దిక్సూచిలా పని చేస్తుంది. ఇది పరిశోధనకు దిశా నిర్దేశం చేస్తుంది.

**హైపోథీసిస్ అంటే ఏమిటి?:**

హైపోథీసిస్ అనేది పరిశోధన సమస్యకు సంబంధించిన ఒక ఊహాజనిత ప్రకటన, ఇది పరీక్షించదగినది అలాగే శాస్త్రీయ పద్ధతుల ద్వారా ధృవీకరించబడుతుంది. ఉదాహరణకు, "సోషల్ మీడియా వినియోగం యువతలో ఒత్తిడి స్థాయిలను పెంచుతుంది" అనేది ఒక హైపోథీసిస్. ఇది సోషల్ మీడియా (ఒక వేరియబుల్) మరియు ఒత్తిడి (మరొక వేరియబుల్) మధ్య సంబంధాన్ని సూచిస్తుంది.

**హైపోథీసిస్ యొక్క సాధారణ లక్షణాలు :**

**1.స్పష్టత - నిర్దిష్టత:**

హైపోథీసిస్ స్పష్టంగా, సంక్షిప్తంగా, నిర్దిష్టంగా ఉండాలి. ఉదాహరణకు, "ఆన్‌లైన్ విద్య గ్రామీణ విద్యార్థులలో అకడమిక్ పనితీరును మెరుగుపరుస్తుంది" అనేది స్పష్టమైన హైపోథీసిస్, ఇది ఆన్‌లైన్ విద్య మరియు అకడమిక్ పనితీరు మధ్య సంబంధాన్ని నిర్దిష్టంగా సూచిస్తుంది.

**సమకాలీన ఉదాహరణ:**
భారతదేశంలో 2020లో కోవిడ్ 19 లాక్‌డౌన్ సమయంలో ఆన్‌లైన్ విద్య విస్తృతంగా అమలు చేయబడింది. ఈ సందర్భంలో, గ్రామీణ విద్యార్థుల అకడమిక్ పనితీరుపై ఆన్‌లైన్ విద్య ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి ఈ హైపోథీసిస్ ఉపయోగపడుతుంది.

**2. పరీక్షణీయత:**
హైపోథీసిస్ పరీక్షించదగినదిగా ఉండాలి. అంటే, దానిని డేటా సేకరణ ద్వారా ధృవీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. ఉదాహరణకు, "మహిళా సాధికారత కార్యక్రమాలు గ్రామీణ మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంచుతాయి" అనేది సర్వేలు లేదా ఇంటర్వ్యూల ద్వారా పరీక్షించదగినది.
సమకాలీన ఉదాహరణ:
భారత ప్రభుత్వం యొక్క "మహిళా శక్తి కేంద్రం" కార్యక్రమం గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించిందా అని అధ్యయనం చేయడానికి ఈ హైపోథీసిస్ ఉపయోగపడుతుంది.

**3.కార్యా, కారణం -సంబంధం :**
హైపోథీసిస్ రెండు వేరియబుల్స్ మధ్య సంబంధాన్ని లేదా కారణాన్ని సూచించాలి. ఉదాహరణకు, "నగరీకరణ పెరుగుదల సాంప్రదాయ కుటుంబ విలువలను బలహీనపరుస్తుంది" అనేది నగరీకరణ మరియు కుటుంబ విలువల మధ్య సంబంధాన్ని సూచిస్తుంది.
సమకాలీన ఉదాహరణ:
భారతదేశంలో వేగవంతమైన నగరీకరణ కారణంగా ఉమ్మడి కుటుంబాలు తగ్గుతున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ హైపోథీసిస్ పై స్టేట్ మెంట్ ను పరీక్షించడానికి సహాయపడుతుంది.

**సామాజిక శాస్త్ర పరిశోధనలో హైపోథీసిస్ ప్రాముఖ్యత:**

**1. పరిశోధనకు దిశానిర్దేశం:**
హైపోథీసిస్ పరిశోధనకు స్పష్టమైన లక్ష్యాన్ని అందిస్తుంది. ఉదాహరణకు, "స్మార్ట్‌ఫోన్ వినియోగం విద్యార్థుల ఏకాగ్రతను తగ్గిస్తుంది" అనే హైపోథీసిస్ పరిశోధకుడిని విద్యార్థుల స్మార్ట్‌ఫోన్ వినియోగం మరియు ఏకాగ్రత స్థాయిలపై దృష్టి పెట్టేలా చేస్తుంది.
సమకాలీన ఉదాహరణ:
భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం విద్యార్థుల అధ్యయన అలవాట్లపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అధ్యయనం చేయడానికి ఈ హైపోథీసిస్ ఉపయోగపడుతుంది.

**2. శాస్త్రీయతను నిర్ధారించడం:**
హైపోథీసిస్ పరిశోధనను శాస్త్రీయ పద్ధతులకు అనుగుణంగా ఉంచుతుంది. ఇది ఊహాగానాలకు బదులు డేటా ఆధారిత ఫలితాలను అందిస్తుంది.
సమకాలీన ఉదాహరణ:
"కోవిడ్ 19 లాక్‌డౌన్ సమయంలో రిమోట్ వర్క్ ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపింది" అనే హైపోథీసిస్ సర్వేల ద్వారా పరీక్షించబడి శాస్త్రీయ ఫలితాలను అందించింది.

**3.సమస్యల పరిష్కారానికి సహాయం:**
హైపోథీసిస్ సామాజిక సమస్యలను అర్థం చేసుకోవడానికి అలాగే సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుంది. ఉదాహరణకు, "విద్యా అవకాశాలు పెరగడం బాలికల వివాహ వయస్సును పెంచుతుంది" అనే హైపోథీసిస్ బాల్య వివాహాల సమస్యను అధ్యయనం చేయడానికి ఉపయోగపడుతుంది.
సమకాలీన ఉదాహరణ:
భారతదేశంలో "బేటీ బచావో, బేటీ పఢావో" కార్యక్రమం బాలికల విద్య మరియు వివాహ వయస్సుపై ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి ఈ హైపోథీసిస్ ఉపయోగపడుతుంది.

**హైపోథీసిస్‌ను నిర్లక్ష్యం చేయడం అసాధ్యం:**

సామాజిక శాస్త్ర పరిశోధనలో హైపోథీసిస్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల పరిశోధన దిశాహీనంగా మారుతుంది మరియు ఫలితాలు నమ్మదగినవిగా ఉండవు. హైపోథీసిస్ లేకుండా, పరిశోధన అనవసర డేటా సేకరణకు దారితీస్తుంది మరియు శాస్త్రీయ సమర్థతను కోల్పోతుంది. ఉదాహరణకు, సోషల్ మీడియా యొక్క సామాజిక ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి హైపోథీసిస్ లేకపోతే, పరిశోధకుడు ఏ అంశాలపై దృష్టి పెట్టాలో తెలియక అయోమయానికి గురవుతాడు.

**హైపోథీసిస్ ఏర్పడటానికి దోహదపడే అంశాలు:**

పరిశోధనకు "పరిశోధనా సమస్యను" ఎంపిక చేసుకోవడం ఎంత ముఖ్యమో హైపోథీసిస్ ను రూపకల్పన చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. కొన్ని సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని అనుకున్నప్పుడు మాత్రమే హైపోథీసిస్ ను రూపొందించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. హైపోథీసిస్ రూపకల్పనకు ఖచ్చితమైన స్పష్టమైన, నియమాలు అంటూ ఏమీ లేవు. ఇది ఒక సమస్యను పరిష్కరించేందుకు తోడ్పడే ఒక చిన్న భాగం మాత్రమే. సత్యాన్ని గ్రహించే నేర్పు, సూక్ష్మ బుద్ధి ,వివేకం కలిగిన వారు దీనిని సమర్థవంతంగా రూపొందించగలుగుతారు. సూక్ష్మ బుద్ధి నుంచి విజ్ఞాన శాస్త్రాల పరిశోధనా ఫలితాలనుండి హైపోథీసిస్ ఏర్పడుతుంది. పరిశోధకుడి వ్యక్తిగత అనుభవాలు, మానవ జాతి చరిత్రలో అభివృద్ధి మొత్తం పరిశోధకుల వ్యక్తిగత అనుభవాల నుండి, వారి విజ్ఞానం గ్రహణ శక్తి, సూక్ష్మ దృష్టి ,వివేకం మొదలైనవి వివిధ సమస్యలపై హైపోథీసిస్ రూపొందించడానికి సహకరిస్తాయి. సామాన్య ప్రజలకు సామాజిక సమస్యలు అతి మామూలు విషయాలుగా కనిపించవచ్చు. కానీ పరిశోధకులు వారి వారి జీవితానుభవాల నుంచి వాటి మధ్యన ఉన్న పరస్పర సంబంధాల్ని, వివిధ కోణాల నుంచి చూడగలుగుతారు. సహ సంబంధాలను ఊహించగలుగుతారు. ఇలాంటి ముందు చూపే హైపోథీసిస్ రూపకల్పనకు దారితీస్తుంది. అంతేకాకుండా పరిశోధకుడు కూడా సమాజంలో సభ్యుడు కనుక తాను నివసిస్తున్న సమాజంలో నిత్యజీవితంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులను పొందుతూ ఉంటాడు. వాటి నుండి ప్రేరణ పొందుతాడు. ఈ అనుభవాల, అవగాహనల నుండి సరైన హైపోథీసిస్ కు రూపకల్పన చేయవచ్చు. అలాగే పరికల్పన రూపకల్పనకు అంతకు ముందు జరిగిన పరిశోధన ఫలితాలు కూడా విలువైన ఆధారాలుగా ఉంటాయి. పరిశోధనకు ఎంపిక చేసుకున్న అంశానికి సంబంధించి అంతకుముందు జరిగిన అధ్యయనాల ఫలితాలను పరిశోధకుడు సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలి.అందుకు రివ్యూ ఆఫ్ లిటరేచర్ దోహదపడుతుంది.అప్పుడు తాను చేసే పరిశోధన అంశాన్ని గురించిన అనేక అంశాలను హేతుబద్ధంగా వివరించగలిగే సామర్థ్యాన్ని పొందగలుగుతాడు.

**హైపోథీసిస్ లో రకాలు:**
డిస్క్రిప్టివ్ హైపోథీసిస్ , రిలేషన్ హైపోథీసిస్, క్యాజువల్ హైపోథీసిస్ (కార్యా,కారణ పరికల్పన), వర్కింగ్ హైపోథీసిస్, నల్ హైపోథీసిస్, స్టాటిస్టికల్ హైపోథీసిస్,కామన్ సెన్స్ హైపోథీసిస్, కాంప్లెక్స్ హైపోతిసిస్, అనలిటికల్ హైపోథీసిస్ మొదలైన అనేక రకాలుగా ఉన్నాయి. మొత్తానికి హైపోథీసిస్ సామాజిక శాస్త్ర పరిశోధనలో అత్యంత ముఖ్యమైన సాధనం. ఇది పరిశోధనకు దిశానిర్దేశం చేయడమే కాక, శాస్త్రీయతను నిర్ధారిస్తుంది, సామాజిక సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. దాని స్పష్టత, పరీక్షణీయత మరియు సంబంధం వంటి లక్షణాలు దీనిని నిర్లక్ష్యం చేయలేని అంశంగా చేస్తాయి. సమకాలీన ఉదాహరణలు హైపోథీసిస్ యొక్క ఆచరణాత్మక విలువను స్పష్టం చేస్తాయి. ఇది సామాజిక శాస్త్ర పరిశోధనలో ఒక అనివార్య సాధనంగా నిలుస్తుంది.

*డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

# వికటించిన స్నేహం

## దర్యాప్తు సంస్థలు దూకుడుకు సుప్రీం కళ్లెం

ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి) చేస్తున్న సోదాలపై పలుమార్లు తప్పు పట్టినా... ఈసారి మాత్రం కాస్త వేడిగానే సుప్రీం కోర్టు ఆగ్రహించడం తాజాగా చర్చనీ యాంశమైంది. గత ఏడాది మే నెలలో ఇడి దర్యాప్తు వ్యవహారిక తీరుపై అనేక ఫిర్యాదులు రావడంతో సుప్రీం కోర్టు మందలించింది. దర్యాప్తుల సమయంలో భయానక వాతావరణం సృష్టించవద్దని హెచ్చరించింది. కానీ ఇడి తీరులో మార్పు రాలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసాధారణ అధికారాలతో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తోందని గత కొన్ని సంఘటనల బట్టి తెలుస్తోంది.

ఈసారి మాత్రం తమిళనాడు నిర్వహించే మద్యం రిటైలర్ టాస్మాక్ లో వేలకోట్లు కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఈ ఏడాది మార్చిలో టాస్మాక్ ప్రధాన కార్యాలయంలో ED సోదాలు జరిపింది. నెల రోజుల సంధి తర్వాత మళ్లీ మేనెలలో టాస్మాక్ అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ED సోదాలు చేస్తోందని, అధికారులను హింసిస్తోందని తమిళనాడు సర్కార్ హైకోర్టును ఆశ్రయించింది. కానీ ఎలాంటి ఫలితం దక్కలేదు. దీంతో సుప్రీం కోర్టును ఆశ్రయించడం జరిగింది. సుప్రీం కోర్టు విచారణ చేపట్టి ED తీరును తప్పపట్టింది. సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఫైర్ అయ్యింది

ఇకపోతే కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వరకు చెందిన విద్యాసంస్థల్లో కూడా మే నెలలో ED సోదాలు చేపట్టింది. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలకు తగ్గ పాలన జరుగుతోందనీ, బిజెపికి అవకాశం వచ్చే ఛాన్స్ ఉండదనే దర్యాప్తు సంస్థలతో భయపెడుతోందని, అక్కడి కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది. ఈ దాడులు వెనక అధికారి బిజెపి ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది రూ.2 వేలకోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో అప్పటి చత్తీశ్గడ్ సీఎం



భూపేశ్ బగెల్ ఇరి కించడానికి ED ప్రయత్నిస్తోందని, తమ రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తోందని చత్తీస్గఢ్ సర్కార్ సుప్రీం కోర్టుకు ఫిర్యాదు చేసింది. దీంతో విధినిర్వహణను అడ్డం పెట్టుకొని బెదిరించి భయపెట్టడం సబబు కాదని సుప్రీం కోర్టు EDని మందలించింది. మనీలాండరింగ్ చట్టంలోని రూల్స్ ను కేంద్ర దర్యాప్తు సంస్థలు దుర్వినియోగం చేసి భయపెట్టడం, వేధించడం వంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉందని చత్తీస్ గఢ్ సర్కార్ సుప్రీం కోర్టు దృష్టికి తెచ్చింది.

కర్ణాటకలో ఈడి అధికారులు కావాలనే ఒత్తిడికి తెచ్చి భయాందోళనలకు గురి చేస్తున్నారని ఇద్దరూ ఈడి ఆఫీసర్లపై FIR నమోదు చేయడం జరిగింది. అయితే కర్ణాటక హైకోర్టు స్టే విధించింది. నగదు అక్రమ చలామణీ జరిగిందని ఇడి పెడుతున్న కేసుల్లో చాలావరకు శిక్షలు పడడం తక్కువే అని సుప్రీం కోర్టు గతంలో వ్యాఖ్యానించింది. ఆరోపణలో తప్పితే పక్కాగా సాక్ష్యాధారాలు సేకరించడంలో ఈడి అధికారుల వైఫల్యాన్ని సుప్రీం ఎత్తి చూపింది. ఆరోపణలను అడ్డం పెట్టుకొని కేంద్ర పెద్దల ముసుగులో ఇలాంటి సోదాలు చేసి గందరగోళం సృష్టించడం ఏమాత్రం పద్ధతి కాదని ఫైర్ అయ్యింది. ఇప్పటి వరకు ఈడి అధికారులు మనీలాండరింగ్ కేసులో గాని ఇతర కేసుల్లో గాని చాలా తక్కువ శిక్షలు పడుతున్నాయి అంటే దానికి కారణం ఏంటి...? సోదాలు ఎక్కువ జరిపి ఎక్కువ కేసులు నమోదు చేసి తక్కువ శిక్షలకే పరిమితం అవుతున్నాయి అంటే ఈడి విశ్వసనీయతకు ఎంత దూరంగా ఉందో అర్థం చేసుకోవాలని సాక్షాత్తు సుప్రీంకోర్టే ధైర్యంగా చెప్పేసింది.

2014-2024 మధ్య కాలంలో నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద 5,297 కేసులు పెట్టగా, వాటిలో 40 కేసుల్లో మాత్రమే శిక్షలు పడ్డాయని కేంద్ర హోం శాఖ చెప్పింది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే మద్యం రిటైలర్ తస్మాక్ సోదాల విషయంలో కూడా హద్దులు దాటుతుండడమే అని సుప్రీంకోర్టు నిర్ధారించింది. తమిళనాడులో జరిగిన విషయంపై కూడా సుప్రీం స్టే విధించడం ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అంశం. దీనిపై కర్ణాటక, చత్తీస్గడ్, మాదిరిగానే తమిళనాడు ప్రభుత్వం కూడా విమర్శలు విలువ సంధించింది.

కేంద్రంలో NDA, మోదీ అధికారంలోకి వచ్చాక (ఇడి), సిబిఐ వంటి దర్యాప్తు సంస్థల దాడులు అడ్డగోలుగా సాగుతున్నాయన్న అపవాదు గట్టిగా వినిపిస్తోంది. కేంద్రం, మోదీ కనుసన్నల్లోనే ఇవి పని చేస్తున్నాయని బలమైన అనుమానాలు ఉన్నాయి. కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వాలు, విపక్ష పార్టీలకు చెందిన వారి సంస్థలు, వ్యక్తులపైనే ఈ దాడులు టార్గెట్ చేసుకుంటున్నాయి. ఇప్పటివరకు ఈడి జప్తు చేసిన ఆస్తులు, 95 శాతానికి పైగా నమోదైన కేసులన్నీ ఎన్డీఏ విపక్ష పాలిత ప్రాంతాల్లోనే జరిగింది. బిజెపి పాలిత ప్రాంతాల్లో ఎలాంటి అవినీతి ఆరోపణలపై కేసులు నమోదుకు ఈడి వెళ్లకపోవడంలో ఆంతర్యమేంటి...? గతంలో తెలంగాణ ప్రభుత్వంలో లిక్కర్ కేసు విషయంలో ఓ మహిళ నేత కవితకు ఈడి, సిబిఐ టార్గెట్ చేసిందని చెప్పొచ్చు. అయితే కవితకు బెయిల్ వచ్చిన సమయంలోనే కేంద్ర పెద్దలు, మోడీకి సంబంధించిన వ్యక్తులు అధికారం, ఆధిపత్యం కోసం... తనతో కలవమని అడిగినట్లు కవిత బహిరంగంగానే వెల్లడించారు.. ఆ విషయంపైనే బెయిల్ వచ్చినట్లు కూడా పలువురు రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. ఈ విషయంలో దర్యాప్తు సంస్థల సమాధానమేంటి..? అలాగే ఏపీలో సీఎం చంద్రబాబు ఈడి, మోదీ, సిబిఐపై అడ్డగోలు విమర్శలు చేసిండు.. ఇప్పుడు కూటములో భాగంగా ఉండగానే చంద్రబాబు చేసిన విమర్శలన్నీ శుద్ధ స్తోత్రాలు అయినాయి... చంద్రబాబు దర్యాప్తు సంస్థలపై చేసిన వ్యాఖ్యలకు ఆ సంస్థల సమాధానం ఏంటి...?

ఈడి, సీబీఐ పై బహిరంగ విమర్శలు బలంగా వినిపించడం దర్యాప్తు సంస్థలకు సిగ్గుచేటు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు వార్నింగ్ తో విషాన్ని పక్కనపెట్టి... విశ్వాసానికి దర్యాప్తు సంస్థలు దగ్గరగా ఉండాలి, నిష్పక్షపాతంగా, శాస్త్రీయంగా విచారణ చేసి నిర్ధారణమైన, నిజమైన అవినీతిని ఖండించాలి. అబద్ధపు అవినీతిని బతికించకుండా చూడాలని కోరుకుంటున్నాం.

పట్ట హరి ప్రసాద్
+91 87908 43009



# పిల్లలు ఎక్కే బస్సు ఫిట్‌గానే ఉందా?

- స్కూల్ బస్సులు ఫిట్‌నెస్ రూల్స్ పాటించాలన్న అధికారులు
- పట్టుబడితే వాహనాలు సీజ్ చేస్తామని స్పష్టం
- షాద్ నగర్ ప్రాంతీయ ఉప రవాణా శాఖ అధికారి "వాసు" హెచ్చరిక
- షాద్ నగర్ లో మొత్తం 108 స్కూల్ బస్సులు
- 80 శాతం బస్సుల ఫిట్ నెస్ పరీక్షలు పూర్తి
- ఫిట్ నెస్ లేని 15 స్కూల్ బస్సుల నిరాకరణ



**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (జూన్ 09) :**

విద్యాసంస్థల పునః ప్రారంభానికి సమయం ఆసన్నమైంది. విద్యార్థుల రవాణాకు వినియోగించే వాహనాలకు తప్పనిసరిగా ఫిట్ నెస్ (సామర్థ్య పరీక్షలు) నిర్వహించి, ఆర్టీఏ కార్యాలయం నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. అయితే ఫిట్నెస్ లేని ఏ బస్సులకైనా అనుమతి ఉండబోదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్టీఏ అధికారి వాసు హెచ్చరిస్తున్నారు. షాద్ నగర్ లో మొత్తం 108 స్కూల్ బస్సులకు గాను ఇప్పటికే 80 బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి ధ్రువీకరించారు. అనేక లోపాలు ఉన్న 15 బస్సులకు ఫిట్నెస్ పరీక్షల ధ్రువీకరణను నిరాకరించారనీ తెలిపారు. ఈ రెండు మూడు రోజుల్లో మిగతా బస్సులకు కూడా ఫిట్నెస్ పరీక్షలు పూర్తవుతాయని అధికారి వాసు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బస్సుల ఫిట్ నెస్ విషయంలో కొందరు ఆర్టీఏ అధికారులు ఉదాసీనంగా, ఏజెంట్లు చెప్పినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో 2025 విద్యా సంవత్సరంలో కొన్ని బస్సులు సామర్థ్య పరీక్షలకు కచ్చితంగా అన్ని సౌకర్యాలు ఉంటేనే తప్ప అనుమతించడం లేదు. సామర్థ్య పరీక్షలు చేయించని విద్యా సంస్థల బస్సుల విషయంలో విద్యా సంస్థల యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వడంతో పాటు వాటి వివరాలను తెలుసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఆర్టీఏ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తే విద్యార్థులను ప్రమాదంలోకి నెట్టినట్లే.. అందుకే షాద్ నగర్ లో పకడ్బందీగా ఫిట్నెస్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో ఫిట్నెస్ లేని బస్సులను గుర్తించబమని అధికారి వాసు హెచ్చరించారు. సోమవారం కూడా ప్రాంతీయ కార్యాలయంలో పెద్ద ఎత్తున ఫిట్నెస్ పరీక్షలను నిర్వహించారు.

**స్కూల్ బస్సు ఫిట్నెస్ రూల్స్**

15 సంవత్సరాలు నిండిన వాహనాలను స్టూడెంట్స్ రవాణాకు ఉపయోగించకూడదు. స్కూల్ బస్సు పూర్తి కండిషన్‌లో ఉండాలి.విద్యా సంస్థ పేరు, సెల్‌ఫోన్ నంబరు, పూర్తి అడ్రస్ బస్సు ఎడమవైపు, ముందు భాగంలో స్పష్టంగా కనిపించేలా రాయాలి. ప్రతి విద్యాసంస్థ యాజమాన్యం డ్రైవర్ ఆరోగ్య పట్టిక నిర్వహించాలి.డ్రైవర్ షుగర్, బీపీ, కంటిచూపు వంటి ప్రాథమిక పరీక్షలను ప్రతి 3 నెలలకోసారి చేయించాలి. డ్రైవర్‌కు 5 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉండాలి.అత్యవసర ద్వారం ఉండాలి. దానిపై స్పష్టంగా అత్యవసర ద్వారం అని రాసి ఉండాలి. బస్సుకు సంబంధించిన వైపర్స్, విండ్ స్క్రీన్, పార్కింగ్ లైట్స్, లైటింగ్స్, ఉండాలి. బస్సు టైర్లు కూడా కండిషన్‌గా ఉండాలి. ప్రతి బస్సులో మంటలు ఆర్పే పరికరాలు ఉండాలి. డ్రైవర్‌కు విద్యార్థులు బస్సు ఎక్కడం, దిగడం స్పష్టంగా కన్పించే విధంగా అద్దాలు అమర్చుకోవాలి. ప్రతి బస్సులో అటెండర్ ఉండాలి. బస్సులో ప్రయాణిస్తున్న స్టూడెంట్స్ పట్టిక కూడా ఉండాలి. బస్సులో స్టూడెంట్స్ బ్యాగులు పెట్టుకొనే విధంగా అరలు ఏర్పాటు చేయాలి. కిటికీలకు మధ్యలో లోహపు కడ్డీలు కచ్చితంగా ఉండాలి. పుట్‌బోర్డ్‌పై మొదటి మెట్టు భూమికి 325 మిల్లీ మీటర్ల ఎత్తు మించకుండా చూడాలి. అన్ని మెట్లు జారకుండా లోహంతో నిర్మించాలి.

**పట్టుబడితే వాహనాలు సీజ్ - ఆర్టీఏ అధికారి వాసు**

విద్యాసంస్థల ప్రారంభంలోగా బస్సులన్నింటికి సామర్థ్య పరీక్షలు చేయించాలని షాద్ నగర్ ఉప రవాణాశాఖ అధికారి వాసు తెలిపారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, తనిఖీలు ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తామని, పరీక్షలకు రాని బస్సులకు సంబంధించి యజమానులకు నోటీసులు పంపిస్తామని వెల్లడించారు.

---

## ఏపీలో ఉక్కపోత..

- ఏపీలో మరో రెండు రోజుల పాటు ఉక్కపోత, గరిష్ట ఉష్ణోగ్రతలు..
- మరోవైపు వర్షాలు తప్పవు అంటోన్న విపత్తుల నిర్వహణ సంస్థ..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

నైరుతి రుతుపవనాలు ప్రవేశించినా.. వాటి మందగమనంతో.. తెలుగు రాష్ట్రాల్లో ఇంకా భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొని ఉన్నాయి.. కొన్ని ప్రాంతాల్లో వర్షలు.. మరి కొన్ని చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. ఇక, ఏపీలో మరో రెండు రోజుల పాటు ఉక్కపోత, గరిష్ట ఉష్ణోగ్రతలు.. మరోవైపు వర్షాలు తప్పువు అని హెచ్చరిస్తోంది ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ.. రేపు విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఉక్కపోతతో పాటు గరిష్టంగా 41 42.5□C వరకు ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ..
మరోవైపు, ఎల్లుండి అంటే బుధవారం ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఉక్కపోతతో పాటు గరిష్టంగా 40 41.5□C ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యే అవకాశం ఉందని తెలిపింది.. మరోవైపు అల్లూరి, అన్నమయ్య, చిత్తూరు తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. ఇక, ఇవాళ తూర్పుగోదావరి జిల్లా రంగంపేట, మన్యం జిల్లా గంగన్నదొరవలస, కృష్ణా జిల్లా పెనుమల్లి, ప్రకాశం జిల్లా మాలెపాడులో 40.9□C ఉష్ణోగ్రత నమోదైనట్టు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది..

---

## శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణం వాయిదా.. ఆక్సియం -4 మిషన్ ప్రయోగం మళ్లీ ఎప్పుడంటే?

- శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణం వాయిదా
- ఆక్సియం-4 మిషన్ ప్రయోగం జూన్ 10కి బదులుగా జూన్ 11కి వాయిదా

**జర్నలిస్ట్ డైరీ, జాతీయం:**




ఆక్సియం4 మిషన్ ప్రయోగం వాయిదా పడింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఆక్సియం 4 మిషన్ ప్రయోగం ప్రతికూల వాతావరణం కారణంగా ఒక రోజు వాయిదా పడింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తన అధికారిక X హ్యాండిల్ ద్వారా ఈ సమాచారాన్ని అందించింది. 'వాతావరణ పరిస్థితుల కారణంగా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి భారతీయ గగన్ యాత్రిని పంపే ఆక్సియం4 మిషన్ ప్రయోగం జూన్ 10కి బదులుగా జూన్ 11కి వాయిదా పడింది. తదుపరి ప్రయోగ సమయం జూన్ 11న సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభించబడుతుందని తెలిపింది.
భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా మరో ముగ్గురు సిబ్బందితో కలిసి ఆక్సియం4 అనే అంతరిక్ష యాత్రలో భాగం కానున్నారు. ఆక్సియం4 మిషన్ నలుగురు సభ్యుల సిబ్బందితో 60 ప్రయోగాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటిలో ఏడు ప్రయోగాలను ఇస్రో ప్లాన్ చేసింది, మరో ఐదు ప్రయోగాలలో శుభాన్షు శుక్లా నాసా మానవ పరిశోధన కార్యక్రమంలో భాగంగా పాల్గొనే ప్రయోగాలు ఉన్నాయి. అదనంగా, శుక్లా అదే కార్యక్రమం కోసం నాసా నిర్వహించే ఐదు సహకార అధ్యయనాలలో కూడా పాల్గొంటారు. ఈ మిషన్ 14 రోజులు ఉంటుంది. ఆక్సియం4 సిబ్బందిలో భారతదేశం, పోలాండ్, హంగేరీ నుంచి వ్యోమగాములు ఉన్నారు. ఈ సిబ్బందిలో పెగ్గీ విట్సన్, శుభాన్షు శుక్లా, స్లావోజ్ ఉజ్నాన్స్కివిస్నివ్స్కి, టిబోర్ కాపు ఉన్నారు.

---

## స్వర్గం నుంచి దిగివచ్చిన తల్లిదండ్రులు..

- AI వీడియో చూసి బాలిక కన్నీరు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

చనిపోయిన అమ్మానాన్నలను AI ద్వారా ఫంక్షన్ లో స్క్రీన్ పై వీడియో చూసి ఓ బాలిక కన్నీరు మున్నిరైంది. కరీంనగర్ మారుతినగర్ కు చెందిన నిమ్మల చందు - సుమలత దంపతులు అనారోగ్యం కారణంగా 6 సంవత్సరాల క్రితం కన్నుమూశారు. అప్పటికే వారికి ఒక కుమారుడు, కుమార్తెకు ఉన్నారు. వారి అమ్మ నాన్నలు చనిపోయిన సమయంలో ఇద్దరు పిల్లలు చాలా చిన్నవారు. వారి అమ్మానాన్న ఎలా ఉంటారో కూడా తెలియని వయసులో ఆ చిన్నారులు వారి ప్రేమకు దూరం అయ్యారు. అయితే నిన్న ఆ చిన్నారి మనస్విక ఓణి ఫంక్షన్ ను కరీంనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో చాలా గ్రాండ్ గా చేసారు. చిన్నతనం లోనే అమ్మానాన్నల ప్రేమకు దూరమైనా ఆ చిన్నారికి వారి కుటుంభ సభ్యులు సర్ ప్రైస్ ప్లాన్ చేసారు.
మనస్విక నానమ్మ, తాతయ్య, బాబాయ్ లు AI ద్వారా స్వర్గం నుండి తల్లితండ్రులు ఆ ఫంక్షన్ కు వచ్చినట్లు, చిన్నారిని హత్తుకున్నట్లు, వారితో ఫోటో దిగినట్లు స్క్రీన్ పై ప్లే చేయడం=తో చిన్నారి కన్నీరుమున్నిరైంది. చిన్నారే కాకుండా ఆ ఫంక్షన్ కు హాజరైన వారందరు కూడా ఆ వీడియో చూసి కంటతడి పెట్టారు. ఆ వీడియో చూస్తూ మనస్విక ఓ వైపు దుఃఖం తో మరోవైపు సంతోషం గా కనిపించింది. పిల్లల కోసం ఆ ప్లాన్ చేసిన వారి నానమ్మ తాతయ్య బాబాయ్ లను పలువురు ప్రశంసించారు.



---

## బెంగళూరు క్రికెట్ స్టేడియం మరో చోటికి మారుస్తాం..

# సిఎం సిద్ధరామయ్య కీలక ప్రకటన

**జర్నలిస్ట్ డైరీ, జాతీయం:**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఇటీవల రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) విజయోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన దుర్ఘటనలో 11 మంది మరణించారు, 56 మంది గాయపడ్డారు. ఈ హృదయవిదారక సంఘటన తర్వాత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య సీరియస్ గా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే స్టేడియంను వేరే చోటికి తరలించే ఆలోచనను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ దుర్ఘటన ఏ ప్రభుత్వంలోనూ జరగకూడదని, రాష్ట్ర ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన అన్నారు.

ఈ సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకులిద్దరూ కూడా ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబం సమాధి వద్ద కన్నీటితో విలపిస్తూ కనిపించింది. ఆర్‌సీబీ విజయాన్ని జరుపుకోవడానికి స్టేడియంకు వచ్చిన వారు, ఈ విషాదకర సంఘటనలో చిక్కుకున్నారు. తండ్రి తన కొడుకుతో కలిసి ఆనందంగా గడపాలని వచ్చిన ఆ క్షణం, శాశ్వత విషాదంగా మారిపోయింది. వారి కుటుంబం ఇప్పుడు అనాథగా తీరని బాధలో మునిగిపోయింది.




ప్రభుత్వం ఈ దుర్ఘటనపై తక్షణ చర్యలు తీసుకుంది. భద్రతా ఏర్పాట్లలో విఫలమైన ఐదుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేశారు. వీరితో పాటు రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్, ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శిపై కూడా వేటు వేశారు. సిద్దరామయ్య మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయలేదని, అయినప్పటికీ ఈ సంఘటన బాధాకరమని చెప్పారు. భద్రతా వైఫల్యాలకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వానికి ఇబ్బంది లేదని ఆయన స్పష్టం చేశారు.
బాధిత కుటుంబాలకు పరిహారం.. మొదట రూ. 10 లక్షలుగా ప్రకటించారు. ప్రజల నుండి వచ్చిన ఒత్తిడి ఎక్కువ కావడంతో.. దాన్ని రూ. 25 లక్షలకు పెంచారు. ఈ పరిహారం బాధిత కుటుంబాలకు కొంత ఆసరాగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఆర్‌సీబీ విజయోత్సవ ఈవెంట్‌ను.. విధాన సౌధ ముందు నిర్వహించడంపై సిద్దరామయ్య సమర్థించారు. ఈ కార్యక్రమాన్ని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) నిర్వహించిందని, తాను కేవలం అతిథిగా హాజరైనట్లు చెప్పారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హెచ్చరిక లేఖను నిర్లక్ష్యం చేసి, ఈవెంట్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ (డీపీఏఆర్) అనుమతి ఇచ్చిందని వివరించారు.
స్టేడియంలో జరిగిన ఈ దుర్ఘటన గురించి తనకు సాయంత్రం 5:45 తర్వాతే తెలిసిందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పారు. స్టేడియంను తరలించాలనే డిమాండ్‌పై, సరైన ప్రదేశం కనుగొన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా భద్రతా చర్యలను మెరుగుపరచడంపై దృష్టి సారించారు.

---

## 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్ట్ లకు త్వరలో నోటిఫికేషన్...

- జీఓ విడుదల చేసిన ప్రభుత్వం..
- సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ...
- హర్షం వ్యక్తం చేసిన పిటిషనర్ - బొడ్డుపల్లి శ్రీనివాస్



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్ (జూన్09)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయశాఖలో ఖాళీగా ఉన్న 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్ట్ లకు త్వరలో నోటిఫికేషన్ వేసి రిక్రూట్ మెంట్ కోసం షెడ్యూల్ ఖరారు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధింత శాఖకు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు సోమవారం జీఓను విడుదల చేశారు. ఈ రిక్రూట్ మెంట్ ద్వారా గత కొద్ది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కేస్ లు త్వరితగతిగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని,రాబోయే రోజుల్లో న్యాయం కోసం వచ్చే సామాన్య ప్రజలకు తక్కువ సమయంలో పరిష్కారం జరగనుంది. ఇదే విషయం పై కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ కు చెందిన బొడ్డుపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి హై కోర్టులో పిల్ దాఖలు చేశారు. అయితే తాను వేసిన పిల్ పెండింగ్ లో ఉండి ఆర్డర్ వచ్చే సమయంలోపే ప్రభుత్వం నుండి ఈ జీఓ విడుదల అవ్వడంతో పిటిషనర్ బిడ్డుపల్లి శ్రీనివాస్, అతని న్యాయవాదులు బార్ కౌన్సిల్ మెంబర్ జి.జితేందర్ రెడ్డి, దాసరి రాజేష్ లు హర్షం వ్యక్తం చేశారు.

---



## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి బుజ్జగింపులు

- తొర్రూరు క్యాంపు కార్యాలయంలో భేటీ రంగారెడ్డితో భేటీ అయిన మంత్రి శ్రీధర్ బాబు

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి (జూన్09)**

మంత్రి పదవి దక్కకపోవడంతో అధిష్టానం పై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు బుజ్జగించారు. సోమవారం తొర్రూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రంగారెడ్డితో మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో తనకు స్థానం దక్కకపోవడంతో రంగారెడ్డి రాజీనామా చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. నిన్నటి మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి రాలేదని రంగారెడ్డి మనస్తాపం చెందారని తెలిపారు. పీసీసీ నాయకుడు కూడా మంత్రి పొన్నంతో వచ్చి రంగారెడ్డితో తన నివాసంలో మాట్లాడటం జరిగిందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారని శ్రీధర్ బాబు అన్నారు. తాను అధినాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడతానని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు అందరూ రంగారెడ్డికి మంత్రి పదవి కావాలని కోరుతున్నారని, ఈ అంశంపై ముఖ్యమంత్రికి కూడా దృష్టిలో ఉందని ఆయన స్పష్టం చేశారు. అధినాయకత్వం కూడా దానిని గుర్తించడం జరుగుతుందని శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు.

---

## తెలంగాణ పీసీసీ కార్యవర్గం ప్రకటన.. ఉపాధ్యక్షులుగా 27 మందికి అవకాశం!

- తెలంగాణ పీసీసీ కార్యవర్గం ప్రకటన
- ఉపాధ్యక్షులుగా 27 మందికి అవకాశం
- ప్రధాన కార్యదర్శులుగా 69 మంది
- వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులు లేకుండా కమిటీ

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

టీపీసీసీ ఉపాధ్యక్షులుగా ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, చిక్కుడు వంశీ కృష్ణ, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్య నియమితులయ్యారు. జనరల్ సెక్రటరీలు (ప్రధాన కార్యదర్శులు)గా ఎమ్మెల్యేలు వేద్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాగమయి.. తదితరులకు టీపీసీసీ కార్యవర్గంలో చోటు లభించింది. కాంగ్రెస్ హైకమాండ్ అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది. సంస్థాగతంగా నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు అవకాశం దక్కింది.

తెలంగాణ నూతన కార్యవర్గాన్ని ఆలిండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రకటించింది. 27 మందికి ఉపాధ్యక్షులుగా, 69 మందికి ప్రధాన కార్యదర్శులుగా టీపీసీసీ కార్యవర్గంలో చోటు దక్కింది. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులు లేకుండా కమిటీని ఏఐసీసీ ప్రకటించింది. ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులను భర్తీ చేసింది. నూతన కార్యవర్గంలో ఎంపీ, ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలకు చోటు లభించింది. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు.

గతంతో పోలిస్తే టీపీసీసీ కమిటీని ఏఐసీసీ కుదించింది. 35 మంది ఉపాధ్యక్షులను 27కి కుదించగా.. 85 మంది ప్రధాన కార్యదర్శి పదవులను 69కి తగ్గించింది. కమిటీ కూర్పులో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తన మార్క్ చూపించారు. టీపీసీసీ కార్యవర్గంలో పీసీసీ సామాజిక న్యాయం పాటించింది. 70 శాతం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు అవకాశం దక్కింది. మొత్తంగా టీపీసీసీలో 96 మంది నేతలకు కీలక పదవులు దక్కాయి. ఇటీవల ఐదు కమిటీలను ఏఐసీసీ ప్రకటించిన విషయం తెలిసిందే.



# విశాఖపట్నం మెట్రో రైల్ నిర్మాణానికి నిధుల సమీకరణపై ప్రభుత్వం ఫోకస్..!

**జర్నలిస్ట్ డైరీ, విశాఖపట్నం :**

విశాఖపట్నం మెట్రో రైల్ నిర్మాణానికి నిధుల సమీకరణపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో కార్పొరేషన్ అధికారుల బృందం విశాఖలో పర్యటిస్తోంది. డబుల్ డెక్కర్ మోడల్ లో మూడు ఫేజ్ లలో చేపట్టే ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు 14వేల కోట్లు ఖర్చు అంచనా వేశారు. ఈ మెట్రో ప్రాజెక్ట్ మూడు కారిడార్లలో 46.23 కి.మీ మేర మెట్రో వస్తుంది. నిర్మాణ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం భరిస్తుంది. మిగిలిన మొత్తం కేంద్రం సహాయం, ప్రవేట్ రుణంగా సమకూర్చుకోనుంది.

ఇందు కోసం KFW, AFD, ADB, NDB, AIIB, జైకా వంటివి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులు బృందం క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళింది. మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి స్వయంగా మెట్రో ప్లానింగ్, స్టేషన్ ల నిర్మాణం, వయ బులిటీపై బ్యాంక్ ప్రతినిధులకు వివరిస్తున్నారు. వైజాగ్ మెట్రో తొలి దశలో 46.23 కి.మీల మేర మూడు కారిడార్లు నిర్మాణానికి ప్లాన్ చేస్తున్నారు అధికారులు. ఇందులో మొదటి కారిడార్ విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు దాదాపు 34.4కి.మీల మేర, అలాగే గురుద్వార్ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు 5.08కి.మీల మేర రెండో కారిడార్, ఇక చివరిగా తాటిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకు 6.75 కి.మీల మేర మూడో కారిడార్ నిర్మాణం పనులు చేపట్టనున్నారు.



# అమరావతిని నాశనం చేయాలని చూస్తున్నారు: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు


**జర్నలిస్ట్ డైరీ, దిల్లీ:**

అమరావతి రాజధాని మహిళలపై సాక్షి ఛానెల్‌లో అసభ్య వ్యాఖ్యలను కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఖండించారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదన్నారు. మహిళలపై జగన్‌కు గౌరవం లేదన్న ఆయన.. అమరావతి నగరాన్ని నాశనం చేయాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు.

**ఇదేం జర్నలిజమో.. కొమ్మినేని చెప్పాలి**

మహిళలను తూలనాడటం ఎలాంటి జర్నలిజమో కొమ్మినేని చెప్పాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జగన్ మనస్సాక్షికి వెకిలి చేష్టలు, ద్వంద్వార్థాలు జోడించడమేనా జర్నలిజం అని విరుచుకుపడ్డారు. కృష్ణంరాజు వ్యాఖ్యలను తప్పని చెప్పి చేతులు దులుపుకొన్నారన్న ఆయన.. ఛానెల్ యాజమాన్యంతో మాట్లాడి క్షమాపణ ఎందుకు చెప్పించలేదు ?అని నిలదీశారు.

# నేను చంపలేదు.. నన్నే కిడ్నాప్ చేశారు



- **హనీమూన్ హత్య కేసు నిందితురాలు సోనమ్**

**జర్నలిస్ట్ డైరీ, జాతీయం:**

హనీమూన్‌లో భర్తను హత్య చేసిందన్న ఆరోపణలపై అరెస్టయిన సోనమ్ రఘువంశీ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో తాను నిందితురాలిని కాదని ఆమె పోలీసు విచారణలో చెప్పినట్లు సమాచారం. తనను కిడ్నాప్ చేశారని ఆమె తెలిపినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

"ఈ కేసులో నేను నిందితురాలిని కాదు. నన్ను ఎవరో కిడ్నాప్ చేశారు. ఆ తర్వాత గాజీపుర్‌లో వదిలేసి వెళ్లిపోయారు. అక్కడినుంచే నేను మా వాళ్లకి ఫోన్ చేశా" అని సోనమ్ విచారణలో వెల్లడించినట్లు తెలుస్తోంది. గాజీపుర్‌లోని ఓ హోటల్ వద్ద నుంచి ఆమెను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని హోటల్ సిబ్బంది కూడా తెలిపారు. తన ఫోన్ నుంచే ఆమె వాళ్ల కుటుంబసభ్యులతో మాట్లాడినట్లు చెప్పారు.

**ఆ 'బాయ్‌ఫ్రెండ్' ఎవరు..?**

ఈ కేసులో సోనమ్ బాయ్‌ఫ్రెండ్‌గా అనుమానిస్తున్న రాజ్ కుశ్వాహా అనే వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. కుశ్వాహాతో ఆమె తరచూ మాట్లాడుతుందని మృతుడు రాజా రఘువంశీ సోదరుడు మీడియాకు తెలిపారు. సోనమ్ సోదరుడు గౌరవ్ నిర్వహిస్తున్న ఓ కంపెనీలో అతడు అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈ కేసులో అరెస్టయిన మరో ఇద్దరు కూడా ఇదే కంపెనీలో పనిచేస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందౌర్‌కు చెందిన రాజ్ కుశ్వాహాకు సోనమ్‌తో కొంతకాలంగా సాన్నిహిత్యం ఉందని, అతడి ప్లాన్ ప్రకారమే భర్తను హత్య చేసి ఉంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. ఆ తర్వాత కన్పించకుండా పోయారు. అదృశ్యమైన 11 రోజుల తర్వాత రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో పోలీసులు గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా.. ఉన్నట్టుండి ఆమె గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ఈ కేసులో ఆమె లొంగిపోయినట్లు పోలీసులు వెల్లడించారు.

# ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ..

- **ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ**
- **ఆగస్ట్ 15న మహిళలకు అందుబాటులోకి ఉచిత బస్**
- **ఎమ్మెల్యేలు మనసు పెట్టి పని చేయాలి**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెడుతూ ముందుకు వెళ్తున్నాం అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తామని తెలిపారు.ఆగస్ట్ 15న ఉచిత బస్ పథకం మహిళలకు అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు అందరూ మనసుపెట్టి పనిచేయాలని, పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అమలు చేస్తున్నాం అని సీఎం తెలిపారు. 175 నియోజక వర్గాల యాక్షన్ ప్లాన్ కార్యాలయాల ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ--- 'ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం భారత్. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యం. అలానే రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అమలు చేస్తున్నాం. డీప్ టెక్‌తో టెక్నాలజీ బాగా పెరిగింది. వాట్సాప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయి. 2 నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సాప్లో ఉంటాయి. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జ్ టూల్స్ అన్ని రెడీగా ఉంటాయి. ఆదాయం పెరగాలి.. అందరూ ఆరోగ్యం, ఆనందంగా ఉండాలి. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారు అయింది. 26 జిల్లాల్లో రోడ్ మాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ రెడీ అయ్యింది' అని చెప్పారు.

'కొన్ని నియోజక వర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుంది. కొన్ని నియోజక వర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయి. కొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ.. ఇలా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలి. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. ప్రతి నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. హాస్పిటల్, టూరిజం.. ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలి. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తున్నాం. ఆగస్ట్ 15న ఉచిత బస్ మహిళలకు అందుబాటులోకి వస్తుంది. సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెడుతూ ముందుకు వెళ్తున్నాం. P4పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. గివ్ బాక్ కల్చర్ పెరగాలి. మనం ప్రజలపై ఇన్వెస్ట్ చెయ్యాలని కోరుతున్నాం. ఎమ్మెల్యేలు మనసు పెట్టి పని చేయాలి. పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం. సహజ వనరులు, రోడ్లు, పర్యావరణం, పారిశ్రామిక అభివృద్ధి వంటి వాటిపై ఫోకస్ పెట్టాలి' అని సీఎం చెప్పుకొచ్చారు.

# కిర్రాక్ ఆర్పీ, సీమ రాజాలాంటి వాళ్లపై చర్యలుండవా?

- **కొమ్మినేని అరెస్ట్‌పై అంబటి ప్రశ్న**

**జర్నలిస్ట్ డైరీ, గుంటూరు:**




రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని.. కూటమి ప్రభుత్వం దానిని అసలే పట్టించుకోదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సీనియర్ పాత్రికేయుడు, రాజకీయ వ్యవహారాల వ్యాఖ్యత కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ నేపథ్యంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు.

కూటమి ప్రభుత్వం అక్రమ కేసుల్లో కొత్త సంప్రదాయానికి తెర లేపింది. కిర్రాక్ ఆర్పీ, సీమ రాజాలాంటిళ్లు దారుణంగా మాట్లాడుతున్నారు. వాళ్లపై ఫిర్యాదులు చేసినా చర్యలు ఉండవు. ఎల్లో చానెల్స్ దారుణంగా మాట్లాడుతున్నాయి. అయినా పట్టించుకోరు. సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం. చంద్రబాబు ఆయనపై కక్ష గట్టారు. కొమ్మినేనిని దారుణంగా తిడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. పోగేసుకొచ్చిన జనాలతో సాక్షి ఆఫీస్ మీద జరిపారు. మరి దీనిని ఏమనాలి?. ఇది ఉన్మాదపు చర్య కాదా?.. అని అంబటి ప్రశ్నించారు.

కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అక్రమం. డైవర్షన్ పాలిటిక్స్‌కు ఇదొక ఉదాహరణ. అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందింది. లేని అంశాన్ని ఉన్నట్లుగా చూపేందుకు చంద్రబాబు ,ఆయన అనుకూల మీడియా ప్రయత్నం చేస్తోంది. కొమ్మినేని శ్రీనివాసరావు ఎంతో సీనియర్ జర్నలిస్ట్. చంద్రబాబు తప్పుల్ని ఖండించే ప్రయత్నం చేసినందుకు ఎన్టీవీ పై ఒత్తిడి తెచ్చి కొమ్మినేని లైవ్ షో ఆపేశారు. కొమ్మినేనిని తీసేస్తేనే ఛానల్ ప్రసారాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఎన్టీవీలో తీసేస్తేనే కొమ్మినేని సాక్షిలో చేరారు.

తన డిబేట్‌లలో కొమ్మినేని నిక్కచ్చిగా మాట్లాడతారు. మా సామాజికవర్గమై మమ్మల్నే విమర్శిస్తావా అని కొమ్మినేని పై చంద్రబాబు కక్ష కట్టాడు. టివి5,ఏబీఎన్ లో జరిగే డిబేట్లకు ఆ ఛానల్ యాజమాన్యాలు బాధ్యత వహిస్తాయా?. తోటి జర్నలిస్ట్ ఒకడు 'ఒరేయ్' అని సంభోదిస్తాడు. ఏ కుక్క బిస్కెట్లు తిని మాట్లాడుతున్నారు టీవీ5,ఏబీఎన్‌లో?. కృష్ణంరాజు వ్యక్తం చేసిన అభిప్రాయం తప్పు కావొచ్చు. దానికి ఛానల్‌కి, కొమ్మినేనికి ఏం సంబంధం?. చంద్రబాబు దేశంలోని అన్ని మీడియాలను మభ్యపెట్టినా... సాక్షిని మభ్యపెట్టలేకపోయాడు. అందుకే సాక్షి పై కక్ష కట్టి బురద జల్లుతున్నాడు.

చంద్రబాబు ప్రేమ అమరావతి రైతుల మీద కాదు...అమరావతిలో తాను దోచుకునే భూముల మీద. జగన్ మోహన్ రెడ్డి, భారతిపై చాలా దారుణంగా పోస్టులు పెట్టిన వాళ్ల పై చర్యలు లేవు. నేనే స్వయంగా కిరాక్ ఆర్పీ,సీమ రాజా మీద ఫిర్యాదు చేశా.. కనీసం పట్టించుకోలేదు. కానీ కొమ్మినేని వంటి వారిని మాత్రం హైదరాబాద్ వెళ్లి అరెస్ట్ చేశారు. ఇదెక్కడి ధర్మం?.

బెయిల్ రాకుండా చేసేందుకే కొమ్మినేని పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. సాక్షి ఛానల్‌ను ఆపాలని చంద్రబాబు, కాంగ్రెస్ కలిసి కుట్రలు పన్నారు. కేసులుపెట్టి ఛానల్ ను ఆపాలని ప్రయత్నించారు...కానీ తట్టుకుని సాక్షి నిలబడింది. టీవీ ఛానల్స్ లో కొన్ని వందల డిబేట్లు నడుస్తాయి...దానికి ఆ ఛానల్ ను బాధ్యుల్ని చేస్తారా?. సాక్షి కార్యాలయాల పై దాడులు చేస్తారా.

ఒక పథకం ప్రకారం మొదట టీడీపీ, తర్వాత లోకేష్, ఆ తర్వాత చంద్రబాబు, ఆ వెంటనే పవన్ కళ్యాణ్ ట్వీట్ చేస్తారు. నేనూ అనేక డిబేట్లలో పాల్గొన్నా. డిబేట్లకు వచ్చిన వ్యక్తులు మాట్లాడితే ఆ ఛానల్స్ కు ఆపాదిస్తారా?. రాష్ట్రంలో చేయాల్సిన పనులు చాలా ఉన్నాయ్. కానీ కొమ్మినేని అరెస్ట్ ఒక్కటే తమకు ముఖ్యమైన పనిలాగా చంద్రబాబు పనిచేస్తున్నారు. చంద్రబాబు చాలా దారుణమైన కార్యక్రమానికి పూనుకున్నారు.

బాధ్యత కలిగిన టీడీపీ నాయకులు కూడా సాక్షి కార్యాలయం పైకి దాడులకు వెళతారు. సాక్షి కార్యాలయాలపై దాడులకు జనాన్ని పోగేసుకొచ్చారు. సందుదొరికింది కదా అని సాక్షి పైనో మరో కార్యాలయం పైనో దాడులు చేయడం కరెక్టేనా?. ఇలాగైతే సమాజం ఎటుపోతుంది. మాకూ వ్యతిరేకంగా ఉన్న మీడియాలకు కార్యాలయాలున్నాయ్ కదా!. అక్రమ కేసులుపెట్టి అరెస్ట్ చేస్తారు, జైల్లో వేస్తారు అంతకంటే ఏం చేయగలరు?. ఇప్పటికే చాలా మందిని జైల్లో పెట్టారు కదా. పరిపాలన చేతకాని వారే ఇలా అరెస్టులతో కాలక్షేపం చేస్తారు. అరెస్టుల పైన పెట్టిన శ్రద్ధ ప్రజల సమస్యల పై పెడితే బాగుంటుంది అని అంబటి రాంబాబు చంద్రబాబుకి హితవు పలికారు.

# తొక్కిసలాట ఘటన నుంచి పాఠాలు నేర్చుకున్నాం: డీకే శివకుమార్

**జర్నలిస్ట్ డైరీ, దిల్లీ: :**

ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవం వేళ బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట పెను విషాదం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. ఈ ఘటనతో రాష్ట్రం ఎన్నో పాఠాలు నేర్చుకుందని అన్నారు.

దిల్లీలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌తో సమావేశం పూర్తయిన అనంతరం డీకే మీడియాతో మాట్లాడారు. "తొక్కిసలాట ఘటనతో రాష్ట్రం ఎన్నో పాఠాలు నేర్చుకుంది. ఇకపై ఇలాంటి తప్పిదాలు జరగకుండా సరైన ప్రణాళికలు రూపొందిస్తాం. బహిరంగ కార్యక్రమాల నిర్వహణ విషయంలో ఓ చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నాం" అని డీకే పేర్కొన్నారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై ఆయన స్పందించారు.

కాగా.. ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటనలో పెను ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలైన సంగతి తెలిసిందే. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల బాణాలు ఎక్కుపెడుతున్నాయి. మరోవైపు, ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసులు నమోదయ్యాయి.



# చేయని వ్యాఖ్యలకు కొమ్మినేని క్షమాపణలు చెప్పారు: విడదల రజిని

**జర్నలిస్ట్ డైరీ, గుంటూరు:**



రాష్ట్రంలో ఏడాది కాలంగా కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ మెంబర్ విడదల రజిని మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, నిత్యం ఏదో ఒక చోట ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి పరాకాష్టే సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అని ధ్వజమెత్తారు.

అనంతపురం జిల్లాలో తన్మయి అనే ఇంటర్ విద్యార్ధిని కనిపించడం లేదని తల్లిదండ్రులు ఆరు రోజుల కిందట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రోజు సదరు విద్యార్థిని దారుణమైన స్థితిలో హింసకు గురై చనిపోయినట్లుగా గుర్తించామని పోలీసులు ప్రకటించారు. పోలీసులకు ఫిర్యాదు అందిన ఆరు రోజుల్లోనే వారు సరైన రీతిలో దీనిపై దర్యాప్తు చేసి ఉంటే, ఈ రోజున తన్మయి అత్యంత కిరాతకంగా హత్యకు గురయ్యేదేనా? పోలీసుల నిర్లక్ష్యం వల్ల సదరు విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆమె కోసం గాలించి ఉంటే ఈ దారుణం జరిగి ఉండేది కాదు. ఇది పోలీసుల వైఫల్యం కాదా? దీనిపై అందరూ ప్రశ్నిస్తుంటే, దానిని కప్పిపుచ్చుకునేందుకు అనేక సాకులను తెర మీదికి తీసుకువస్తారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏడాదిగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అదుపుతప్పిన శాంతిభద్రతలను గాడిలో పెట్టే ఆసక్తి ఈ ప్రభుత్వానికి లేదు. ఎవరైనా సరే పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేస్తే, స్థానిక ఎమ్మెల్యే నుంచి ఫోన్ వస్తేనే దానిపైన స్పందిస్తున్నారు.

**కొమ్మినేని అరెస్ట్.. దారుణం**

ఈ ప్రభుత్వంలో నిజాయితీ లేదు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే లేదు. పోలీస్ వ్యవస్థను చట్టాలకు అనుగుణంగా నడిపించాలనే ఉద్దేశం అంతకంటే లేదు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి నిత్యం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. ఇటీవలే సాక్షి టీవీ డిబేట్‌లో ఒక జర్నలిస్ట్ చేసిన వ్యాఖ్యలను సాక్షిటీవీ యాజమాన్యంతో పాటు వైయస్ఆర్సీపీ అందరూ ఖండించారు. దీనిని ఎవరూ సమర్థించడం లేదని చాలా స్పష్టంగా ప్రకటించాయి. అయినా కూడా టీడీపీ దీనిలో రాజకీయాన్ని వెతుక్కుని సాక్షియాజమాన్యాన్ని, వైయస్ఆర్‌సీపీని, మాజీ సీఎం వైఎస్ జగన్, ఆయన సతీమణి వైయస్ భారతమ్మను కూడా వివాదంలోకి లాగుతున్నారు. జర్నలిస్ట్ మాట్లాడిన మాటలకు వీరికి ఏం సంబంధం? పదేపదే దీనిని కావాలని రాజకీయం చేస్తున్నారు. ఇందుకోసం మహిళలను అడ్డం పెట్టుకుని టీడీపీ చేస్తున్న వ్యవహారం వల్లే మహిళలకు అవమానం జరుగుతోంది.

చివరికి సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుకు సమాజంలో ఎంతో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. సామాజిక అంశాలపై చక్కని విశ్లేషణను, చర్చను సమాజానికి అందిస్తున్నారు. ఆయనను కూడా ఈ వివాదంలోకి లాగి అరెస్ట్ చేయడం చూస్తుంటే, రెడ్‌బుక్ పాలన పరాకాష్టకు చేరిందని అర్థమవుతోంది. ఏడాది కాలంలో రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోంది. వైయస్ఆర్‌సీపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లు, చివరికి జర్నలిస్ట్‌ల వరకు ఈ రెడ్‌బుక్ వేధింపులు వచ్చాయి. సాక్షి డిబేట్‌లో సదరు జర్నలిస్ట్ చేసిన వ్యాఖ్యలను కొమ్మినేని వారించారు, తరువాత దానిపై ఆయన క్షమాపణలు కూడా చెప్పారు. అయినా కూడా ఆయనను అరెస్ట్ చేశారంటే తమను ఎవరు ప్రశ్నించినా ఏదో ఒక కేసులో అరెస్ట్ చేస్తామనే భయాన్ని సృష్టించడానికి ప్రయత్నించారు.

**ప్రశ్నిస్తున్న సాక్షిపై చంద్రబాబు కక్షసాధింపు**

ప్రజల గొంతుకగా నిలుస్తున్న సాక్షి మీడియాపై ఈ రోజు దాడులు చేస్తున్నారు. ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వంలోని అరాచకాన్ని ప్రశ్నిస్తున్నందుకు చంద్రబాబు సాక్షిపై కక్ష పెంచుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రశ్నించినందుకు సాక్షిపై కోపం పెంచుకున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోంది. దీనిని వెలుగులోకి తీసుకువస్తున్న సాక్షిమీడియాపై దాడులకు తెగబడుతున్నారు. ఇదేనే ప్రజాస్వామ్యం? ఏడాది పాలన వైఫల్యాలను నిలదీస్తూ వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన వెన్నుపోటు దినంకు పెద్ద ఎత్తున ప్రజాస్పందన లభించింది. దీనిని ఓర్చుకలేక డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా నేడు అమరావతిపై కించపరిచే వ్యాఖ్యలు చేశారనే వివాదాన్ని సృష్టించారు.

వైయస్ఆర్‌సీపీ హయాంలో ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోను ఏడాదిలోనే తొంబైశాతం అమలు చేశాం. మహిళల పక్షపాతిగా వైయస్ జగన్ అనేక పథకాలను అమలు చేశారు. మహిళా ఆర్థిక స్వావలంభనకు అండగా నిలిచారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మహిళలను ముందంజలో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మహిళ రక్షణ కోసం దిశాయాప్, దిశా పోలీస్ స్టేషన్‌లను తీసుకువచ్చారు. మహిళల పట్ల అంతటి గౌరవం ఉన్న నాయకుడు వైయస్ జగన్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని రజిని అన్నారు.

# అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ..!

- ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది..
- ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి..
- ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయపెడుతున్నారు..
- వైసీపీ అధినేత వైఎస్ జగన్ ట్వీట్..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**



ఆంధ్రప్రదేశ్‌లో అరెస్ట్‌లపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. "ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది.. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి.. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుగారిని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు.." అని దుయ్యబట్టారు.

ఇక, "సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్ట్‌లు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా?.. ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 201419 మధ్య ఓ ఛానల్‌పై ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు. కొమ్మినేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను.." అని పేర్కొన్నారు జగన్. "చంద్రబాబుగారూ.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి.." అని హెచ్చరిస్తూ ట్వీట్ చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..



## జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించడు..

- జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించడు..
- జగన్ పై ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫైర్..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించడు అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.. జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును జగన్ రెడ్డి ఖండించడంతో ఆడపడుచుల పట్ల ఆయనకున్న ఆలోచనలు బయటపడ్డాయన్న ఆయన.. విశ్లేషకుడిగా కృష్ణంరాజు తెలుగు ఆడపడుచుల గురించి నీచాతినీచంగా, క్రూరంగా మాట్లాడుతుంటే ఆ క్షణమే ఖండించి, క్షమాపణ చెప్పించి, డిబేట్ నుంచి బహిష్కరించాల్సిన బాధ్యత కొమ్మినేనితో పాటు యాజమాన్యానికి లేదా..? అని ప్రశ్నించారు.. ఆ పని అప్పుడు చేసివుంటే ప్రజలు హర్షించేవారు. అది చేయకపోగా వ్యంగ్యంగా నవ్వుతూ ఆ విశ్లేషకుడిని సమర్థించడం అందరూ చూశారని గుర్తుచేశారు.. అప్పట్లో వల్లభనేని వంశీ, కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి వారిపై జగన్ రెడ్డి చర్యలు తీసుకోకపోవడంతోనే ఇప్పుడు 11 సీట్లకు పరిమితమయ్యాడని మండిపడ్డారు.. ఈ రోజు ఆడపడుచుల పట్ల తన మనస్సులోని వైఖరిని బయటపెట్టాడు. ఇక జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించరు అంఊ ఫైర్ అయ్యారు టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

## ఉద్యోగం కోసం వెళితే.. పోర్న్‌లో నటించాలని చిత్రహింసలు..!

- అశ్లీల చిత్రాల్లో నటించాలని, బార్ డ్యాన్సర్‌గా పని చేయాలని ఒత్తిడి..
- ఒప్పుకోకపోవడంతో 6 నెలలుగా ఓ ఫ్లాట్‌లో బంధించి చిత్రహింసలకు పాల్పడ్డిన తల్లి, కొడుకు

**జర్నలిస్ట్ డైరీ, జాతీయం:**

పశ్చిమ బెంగాల్‌లో దారుణం చోటు చేసుకుంది. బెంగాల్‌కు చెందిన తల్లీ శ్వేతా ఖాన్, కొడుకు ఆర్యన్‌ఖాన్‌లు ఓ యువతిని ఉద్యోగం పేరుతో ట్రాప్ చేసి.. ఆ తర్వాత అశ్లీల చిత్రాల్లో నటించాలని, బార్ డ్యాన్సర్‌గా పని చేయాలని ఒత్తిడి చేయగా దానికి ఆమె అంగీకరించకపోవడంతో గత 6 నెలలుగా ఓ ఫ్లాట్‌లో బంధించి చిత్రహింసలకు పాల్పడ్డారు. బాధితురాలు వారి నుంచి తప్పించుకొని స్థానిక పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం బటయకు వచ్చింది. ప్రస్తుతం ఆమె ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతుంది.
అయితే, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెంగాల్‌కు చెందిన తల్లీ, కొడుకులు ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ముసుగులో పోర్న్ వీడియోల రాకెట్‌ను, దానికి సంబంధించిన ఫిల్మ్ ప్రొడక్షన్ హౌస్‌ను నడిపిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఇందులో భాగంగానే ఎక్కువ జీతం ఆశ చూపి నిరుద్యోగ అమ్మాయిలను ఉద్యోగం పేరుతో నమ్మించి.. ఆ తర్వాత అశ్లీల చిత్రాల్లో నటించాలని బలవంతం చేసేవారు అని చెప్పుకొచ్చారు. 6 నెలల క్రితం 24 ఉత్తర పరగణా జిల్లాకు చెందిన ఓ యువతి జాబ్ కోసం ఫేస్‌బుక్‌లో ఆర్యన్‌ను సంప్రదించింది.. హౌరాలోని తమ ఇంటికి వస్తే ఉద్యోగం గురించి చర్చించి ఇప్పిస్తామని అతడు చెప్పగా.. సదరు యువతి వారి ఇంటికి వెళ్లింది.
ఇక, ఆర్యన్ అతడి తల్లి శ్వేతతో కలిసి ఆ యువతిని బార్ డాన్సర్ వృత్తిలోకి దించడానికి ట్రై చేశారు. కానీ, దానికి ఆమె ఒప్పుకోకపోవడంతో ఆమెపై దాడికి దిగారు. అనంతరం ఆ యువతి మొబైల్ తీసుకుని, ఓ ఫ్లాట్‌లో ఒంటరిగా బంధించారు. 6 నెలల పాటు తనను ఇనుప రాడ్డుతో తీవ్రంగా కొట్టి, హింసించారని.. 4 రోజులకు ఒక్క సారే భోజనం పెట్టేవాళ్లని బాధితురాలు పోలీసులకు స్టేట్మెంట్ ఇచ్చింది. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న పోలీసులు.. నిందితుల ఆచూకీ కోసం గాలిస్తున్నామని వెల్లడించారు.

## మైనర్ బాలికపై రెండేళ్లుగా 14 మంది అత్యాచారం..!

- శ్రీ సత్యసాయి జిల్లాలో దారుణం..
- మైనర్ బాలికపై రెండేళ్లుగా అత్యాచారం..
- బాలికను అనేక రకాలుగా చిత్రహింసలు..
- ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**



ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణం వెలుగు చూసింది.. మైనర్ బాలికపై రెండేళ్లుగా అత్యాచారానికి ఒడిగట్టారు కామాంధులు.. రెండేళ్లుగా బాలిక శరీంపై దాడులు చేస్తూ.. అనేక రకాలుగా చిత్రహింసలకు గురిచేశారు.. ఇక, రెండేళ్లు మౌనంగా ఆ కామాంధుల శారీరక, మానసిక హింసను భరిస్తూ వచ్చిన ఆ బాలక.. తట్టుకోలేక చివరకు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చినట్టు అయ్యింది..
శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో మైనర్ బాలికపై గత రెండేళ్లుగా వేర్వేరుగా.. పలుమార్లు అత్యాచారం చేశారు కామాంధులు.. ఆమె ప్రైవేట్ పార్ట్స్ బలవంతంగా టచ్ చేస్తూ.. శరీరంపై దాడులు చేస్తూ చిత్రహింసలకు గురిచేస్తూ.. పైశాచిక ఆనందం పొందారులు.. అయితే, మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రామగిరి పోలీసులు. ఈ అత్యాచార కేసును ఛేదించారు.. అందులో ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై మీడియాతో మాట్లాడిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న.. 15 ఏళ్ల బాలికపై రెండు సంవత్సరాలుగా శారీరక దాడులు చేసి అత్యాచారం చేసిన ఘటనలో 14 మంది నిందితులుగా ఉన్నారు.. అందులో 6 మందిని నిందితులను అదుపులోకి తీసుకున్నాం అన్నారు.. పరారీలో ఉన్న మిగిలిన ఎనిమిది మందిని కూడా త్వరలో అరెస్టు చేసి రిమాండ్ కి పంపుతామని స్పష్టం చేశారు.. నిందితులపై ఫోక్సో చార్ట్ యాక్ట్, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని వెల్లడించారు.. జిల్లాలో మహిళలపై దాడులు కానీ, అఘాయిత్యాలకుగానీ పాల్పడితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎస్పీ రత్న.

## అలిపిరిలో గన్ కలకలం..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

తిరుమలలో టైట్ సెక్యూరిటీ ఉంటుంది. నిఘా నేత్రాలను దాటుకుని చీమ కూడా లోనికి చొరపడదు. ఎప్పుడో ఒక్కసారి మద్యం బాటిళ్లు, గుట్కా ప్యాకెట్లు లాంటివి కనిపిస్తే అదే ఎక్కువ. అంతటి పటిష్ట భద్రత ఉంటుంది కాబట్టే.. గుట్కా ప్యాకెట్ కనిపించినా అది బ్రేకింగ్ న్యూస్ అవుతుంది. అన్యమత ప్రచారం గట్రా చేయాలని కొన్ని ముఠాలు విశ్వ ప్రయత్నం చేస్తున్నా.. ఎప్పటికప్పుడూ వాటికి చెక్ పెడుతూనే ఉంది టీటీడీ యంత్రాంగం. ప్లాస్టిక్ నిషేధంపైనా అంతే సీరియస్‌గా ఫోకస్ పెట్టింది. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌ను అలిపిరి దగ్గరే చెక్ పెడుతోంది. కొండ మీద ఎలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా అలిపిరి చెక్ పోస్ట్.. అడ్డుగోడలా నిలుస్తోంది. కొండ కింద ఖతర్నాక్ సెక్యూరిటీ ఉంది కాబట్టే.. కొండ మీద అంత ప్రశాంతత నెలకొంది. లేటెస్ట్‌గా అలిపిరి చెక్ పాయింట్ తన పని తీరుతో మరోసారి వార్తల్లో నిలిచింది.





### బ్యాగ్‌లో గన్..

అప్పుడే అలిపిరి చెక్ పోస్ట్ దగ్గరికి ఓ కారు వచ్చి ఆగింది. కారు నెంబర్‌ను బట్టి అది కర్నాటక బండి అని తెలిసిపోతోంది. టీటీడీ సిబ్బంది ఎప్పటిలానే కారును ఆసాంతం చెక్ చేస్తున్నారు. ఆ కారు యజమాని చేతిపై లయన్ టాటూ ఉంది. గడ్డంతో, తలపై క్యాప్‌తో షార్ట్, టీ షర్ట్ వేసుకుని ఉన్నాడతను. అతన్ని చూస్తే ఎలాంటి అనుమానం కలగలేదు సిబ్బందికి. కారు డిక్కీ ఓపెన్ చేయమన్నారు. అందులో ఓ బ్యాగ్ కనిపించింది. తెరిచి చూస్తే ఆ బ్యాగ్‌లో దూరపు వస్తువులను చూసేందుకు యూజ్ చేసే టెలిస్కోప్ ఉంది. SPF సిబ్బందికి అనుమానం పెరిగింది. మరింతగా తరచి చూస్తే అదే బ్యాగ్ లోపలి జిప్‌లో గన్ బయటపడింది. అంతే. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు సెక్యూరిటీ స్టాఫ్.

### తెలీక తెచ్చాడట..

అలిపిరిలో గన్ కనిపించడమంటే మామూలు విషయం కాదు. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అయితే, అది ఎయిర్ పిస్టల్ అని ఆ తర్వాత తేలింది. తిరుమలకు అలాంటి వస్తువులు తీసుకు రాకూడదని తనకు తెలీదన్నాడు ఆ బెంగళూరుకు చెందిన భక్తుడు. అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి.. టెలిస్కోప్, ఎయిర్ పిస్టల్ తిరిగి ఇచ్చేశారు. కాకపోతే వాటిని తిరుమల కొండపైకి తీసుకు వెళ్లేందుకు అనుమతి లేదని తేల్చి చెప్పారు. కారును తిరిగి వెనక్కి పంపించేశారు విజిలెన్స్ అధికారులు. ఎయిర్‌గన్‌ను పసిగట్టిన అలిపిరి ఎస్పీఎఫ్ సిబ్బంది పని తీరును ప్రశంసిస్తున్నారు భక్తులు.



## వారికి గుడ్‌న్యూస్.. రూ.176.35 కోట్ల విడుదలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

- ఉపాధి హామీ పథకం పనుల కోసం రూ.176.35 కోట్ల విడుదల..
- పరిపాలన అనుమతులు ఇచ్చిన ఏపీ ప్రభుత్వం..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఉపాధి హామీ పనిచేసేవారికి గుడ్‌న్యూస్ చెబుతూ నిర్ణయం తీసుకుంది ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం.. ఉపాధి హామీ పథకం పనుల కోసం 176.35 కోట్ల రూపాయల నిధుల విడుదలకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది.. 202526 ఏడాదిలో తొలి విడతగా మంజూరు చేసిన కేంద్ర నిధులను.. ఉపాధి హామీ పథకం పనుల కోసం విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. నిబంధనల మేరకు నిధులు వినియోగానికి చర్యలు తీసుకోవాలని ఏపీ పంచాయతీరాజ్ డైరెక్టర్ కు ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్..
కాగా, ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న కార్మికులకు మేలు చేకూర్చేలా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. వీరికి రోజూ వారి వేతనం రూ.307కు పెంచారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల అమరావతిలో నిర్వహించిన ఉపాధి శ్రామికుల ఆత్మీయ కలయికలో భాగంగా బీమా పరిహారంపై కూడా ప్రకటన చేసిన విషయం విదితమే.. ఉపాధి హామీ పని చేస్తూ.. ఆ ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణించినా, తీవ్ర అంగవైకల్యానికి గురైనా ఆ కుటుంబ సభ్యులకు బీమా వర్తింపజేయనున్నారు.. ఇది ఇప్పటి వరకు గరిష్ఠంగా రూ.50వేలుగా ఉండగా.. దానిని కూటమి ప్రభుత్వం రూ.4 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది..





## స్పృహ కోల్పోయిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. ఆసుపత్రికి తరలింపు..!

- W.గోవిందిన్నె గ్రామంలో అపశ్రుతి
- మూల పెద్దమ్మ దేవరలో గండా దీపం మోసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ
- గండా దీపం మోసిన అనంతరం అకస్మాత్తుగా స్పృహ కోల్పోయిన ఎమ్మెల్యే.

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం W. గోవిందిన్నె గ్రామంలో అపశ్రుతి చోటుచేసుకుంది. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మంగళవారం ఉదయం గ్రామ దేవత అయిన మూల పెద్దమ్మ దేవరలో గండా దీపం మోసిన అనంతరం అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, గండా దీపం మోసిన వెంటనే అలసట, అస్వస్థతకు గురై అక్కడికక్కడే పడిపోయారు. వెంటనే అక్కడున్న అనుచరులు, పార్టీ శ్రేణులు ఆమెను అత్యవసరంగా అంబులెన్సులో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వైద్యులు ఆమెను తక్షణమే పరీక్షించి చికిత్స అందిస్తున్నారు. ప్రాథమికంగా ఇది ఒత్తిడి, వేడి కారణమైన అలసట కారణమై ఉండవచ్చని వైద్యులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భూమా అఖిల ప్రియ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు సమాచారం. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయులుకు హైకోర్టు షాక్..

- ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులుకు హైకోర్టు షాక్..
- ఏపీపీఎస్సీలో అవకతవకల కేసులో బెయిల్ పిటిషన్..
- బెయిల్ పిటిషన్ డిస్మిస్ చేస్తున్నట్టు హైకోర్టు ప్రకటన..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**




సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులుకు షాక్ ఇచ్చింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. పీఎస్సార్ ఆంజనేయులు దాఖలుచేసిన బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)లో అవకతవకల కేసులో పీఎస్సార్, ధాత్రి మధు.. దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. పీఎస్సార్ ఆంజనేయులుతో పాటు ధాత్రి మధు బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నట్టు ప్రకటించింది.. అయితే, అనారోగ్య కారణాలు ఉంటే.. రెండు వారాల మధ్యంతర బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని పీఎస్సార్ ఆంజనేయులుకు సూచించింది ఏపీ హైకోర్టు..
కాగా, ముంబై సినీ నటి కాదంబరి జత్వానీ కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులుకు హైకోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే.. ఈ కేసులో పీఎస్సార్ ఆంజనేయులుకు 36 రోజుల జ్యుడిషియల్ కస్టడీ తర్వాత బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు.. ఆరోపణల్లో తీవ్రత, దర్యాప్తు పురోగతి, ముగిసిన పోలీసు కస్టడీ, కేసులో పిటిషనర్ పాత్ర తదితరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పీఎస్సార్ ఆంజనేయులుకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది.. అయితే, ఏపీపీఎస్సీ గ్రూప్1 పరీక్షా పత్రాల డిజిటల్ మూల్యాంకనం కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులుకు ఇప్పటికే హైకోర్టు బెయిల్ తిరస్కరించగా.. ఈ రోజు బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేసింది.

# యుద్ధం ముగించిన పవన్ కల్యాణ్

సుజీత్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన సినిమా "ఓజీ". తాజాగా ఈ సినిమా నుండి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ఈ సినిమా షూటింగ్ పూర్తియింది అని చిత్రబృందం ప్రకటించింది. ఈ క్రమంలో చిత్ర బృందం ఒక పోస్టర్ ను విడుదల చేసింది. ఈ పోస్టర్ లో "ప్యాకప్ గంభీర... విడుదలకు సిద్ధంకండి.." అని పేర్కొంటూ సెప్టెంబర్ 25న థియేటర్లలో సినిమా విడుదల కానుందని తెలిపింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ రక్తపు మరకలతో కనిపిస్తూ ఆకర్షణీయమైన లుక్‌తో ఆకట్టుకున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించిన ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటించారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తుండగా..బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటించారు. తమన్ సంగీతం అందించిన ఈ సినిమా రూ.250 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కింది.





## ఫెయిల్యూర్‌ను అంగీకరించాలంటున్న బుట్టబొమ్మ

జీవితంలో ఎన్నో హెచ్చుతగ్గులు ఉంటాయని, వాటన్నింటిని సమానంగా స్వీకరిస్తేనే మనంకొత్తగా మారతామని స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే అంటున్నారు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తమిళ స్టార్ హీరో విజయ సరసన 'జన నాయగన్' సినిమాలో నటిస్తోంది. ఇటీవల రెట్రో సినిమాలో కనిపించి అందరినీ అలరించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజా.. జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "ఈ మధ్య కాలంలో నేను నటించిన 'సర్కస్', 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్', 'దేవా' లాంటి చిత్రాలు బాక్సాఫీసు వద్ద ఆశించిన ఫలితాల్ని ఇవ్వలేకపోయాయి. కొన్నేళ్లుగా నా కెరీర్‌లో విజయం అనే పదానికి నిర్వచనమే మారిపోయిందని తెలుసు. కానీ ఈ దశ నాకు చాలా ముఖ్యమైంది. ఇప్పుడు నా రాబోయే సినిమాలు.. భవిష్యత్తు ప్రాజెక్టులు నేను ఎలాంటి నటిని అనే విషయాన్ని ప్రేక్షకులకు మరోసారి చూపిస్తుందని ఆశిస్తున్నా. నిజం చెప్పాలంటే సినిమా నేపథ్యం నుంచి వచ్చిన నాలాంటి వాళ్లు చాలా మందే ఉన్నారు చిత్రపరిశ్రమలో. వారందరూ అవకాశాలను దక్కించుకోవాలంటే చాలా కష్టపడాలి. ఎన్నో సవాళ్లు, అనుభవాలతో సినీరంగంలో ప్రస్తుతం నేను ఒక స్థాయిలో ఉన్నాను. కానీ ఇంకా సాధించాల్సింది చాలా ఉంది'' అని పేర్కొన్నారు."కొన్ని సినిమాల్లోని పాత్రల్లో నటిస్తున్నప్పుడు అందులో జీవిస్తాం. ఆ పాత్రలో మమ్మల్ని మేము ఊహించుకుంటాం. ఒక వేళ అది హిట్ కాకపోతే ఆశ్చర్యానికి గురి కావాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మేము నటులం.. విఫలమవ్వడాన్ని కూడా స్వీకరించాలి. ఒక వేళ దాన్ని అంగీకరించకపోతే.. మేము కొత్తగా ప్రేక్షకులకు ఏమి ఇవ్వలేము. కొన్నిసార్లు అంచనాలు పెట్టుకున్న చిత్రాలే బోల్తా పడతాయి. అలా అని ప్రతీసారి పరాజయమే ఎదురవుతుందని చెప్పలేము కదా. అందరి జీవితంలో హెచ్చుతగ్గులు కచ్చితంగా ఉంటాయి'' అని చెప్పుకొచ్చారు.

## మణిరత్నంతో పని చేయాలన్నది ఓ కల

స్టార్ డైరెక్టర్ మణిరత్నం గురించి బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను మణిరత్నంకు వీరాభిమానిని అని చెప్పారు. అదే విధంగా ఆయనతో కలిసి పని చేయాలన్నది తనకొక కల అని అన్నాడు. తన అప్‌కమింగ్ మూవీ 'సితారే జమీన్ పర్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అమీర్.. మణిరత్నం ప్రస్తావన తీసుకొచ్చడు. "దర్శకుడు మణిరత్నంకు నేను వీరాభిమానిని. ఆయనతో వర్క్ చేయాలని ఎంతోకాలం నుంచి అనుకుంటున్నా. ఇప్పటికే చాలా సందర్భాల్లో ఆయన్ని కలిశాను. ఆయన ఇంటికి కూడా వెళ్లాను. మేమిద్దరం ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం. మా కాంబినేషన్‌లో 'లజో' అనే సినిమా కూడా ఫిక్స్ చేశాం. అన్ని అనుకున్నట్టే జరిగితే అది ఎప్పుడో ప్రేక్షకుల ముందుకు వచ్చేది. కాకపోతే అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికీ ఆయనంటే అభిమానం అలాగే ఉంది. ఆయన వర్కింగ్ స్టైల్ నాకెంతో నచ్చుతుంది. తప్పకుండా ఏదో ఒకరోజు ఆయనతో కలిసి వర్క్ చేయాలనుకుంటున్నా'' అని ఆమిర్ ఖాన్ తెలిపారు.



## ఎన్నికైన 24 గంటల్లోనే సునీల్ రాజీనామా

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా సునీల్ నారంగ్ బాధ్యతలు స్వీకరించింది. ఎన్నికై 24 గంటలు కూడా గడవక ముందే ఆయన ఈ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను అధికారులకు అందించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం తెలుగు సినీ వర్గాల్లో సంచలనంగా మారింది. కొందరి తీరు తనను బాధించాయని ఆయన చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో టీఎఫ్‌సీసీకి కొత్తగా ఎన్నికైన పాలక మండలిని ప్రకటించింది. తనని సంప్రదించకుండానే కొందరు ప్రకటనలు ఇస్తున్నారని అందులో ఆయన తెలిపారు. తన ప్రమేయం లేకుండా ఇచ్చిన ప్రకటనలకు తాను బాధ్యుడిని కాదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా పదవిలో కొనసాగలేనని స్పష్టం చేస్తూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మూడోసారి అధ్యక్షుడిగా సునీల్ నారంగ్, కార్యదర్శిగా శ్రీధర్ సహా 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సునీల్ నారంగ్ మాట్లాడుతూ.. థియేటర్ల వ్యవహారంలో ఆ నలుగురు ఎవరూ లేరని, యజమానుల వద్దే వారి థియేటర్లు ఉన్నాయని పేర్కొన్నారు. హీరోలు దేవుళ్లు లాంటి వారని, వాళ్లకు వ్యతిరేకంగా మాట్లాడే సాహసం ఏ ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్, నిర్మాతలు చేయరని వ్యాఖ్యానించారు. అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ తుపానులాంటి వారని, ఆయన సినిమాను ఆపే అధికారం ఎవరికి లేదన్నారు.



## 'పెద్ది'కి రెహ్మాన్ టెన్షన్

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' మూవీ గ్లింప్స్ ఇటీవల విడుదలై సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ఏ.ఆర్. రెహమాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అభిమానులను ఉర్రూతలూగించింది. అయితే ఇప్పుడు రామ్ చరణ్ ఫ్యాన్స్ ఒక విషయంలో టెన్షన్ పడుతున్నారు. ఇటీవల విడుదలైన "తగ్ లైఫ్" మూవీకి రెహమాన్ ఇచ్చిన సంగీతం కొంతమంది అభిమానులకు నిరాశ కలిగించింది. "బోరింగ్ మ్యూజిక్" అని కొందరు విమర్శించారు. దీంతో, "పెద్ది" మూవీకి రెహమాన్ ఎలాంటి సంగీతం అందిస్తాడోనని రామ్ చరణ్ ఫ్యాన్స్‌లో ఆందోళన మొదలైంది. "రెహమాన్ మ్యాజిక్ 'పెద్ది'లో పునరావృతమవుతుందా? లేక మరోసారి నిరాశపరుస్తాడా?" అని సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి




Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: GATTIMI SATISH KUMAR, RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465